ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 22, నవంబర్ 2025 16 పేజీలు



# సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయండి

## నేడు సింగరేణి లో డయల్ యువర్ సిఎండి కార్యక్రమం

కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:
రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత వైద్య సదుపాయాలకు సంబంధించిన

2వ పేజీలో...



16 లో..

# సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి**

**రఘునాధపాలెం మండలం వివి పాలెంలో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

ఖమ్మం అర్బన్ నవంబర్ 21(ప్రభాతవార్త)
సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు., శుక్రవారం రఘునాధపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చేలోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ



**బదిలీలు అయిన సీటు వదలని చంద్రుడు**

**కిందిస్థాయి సిబ్బందిపై వేధింపులు**

**ఒకే శాఖలో మూడు సార్లు ప్రమోషన్లు**

**రాజకీయ అండదండలతో చక్రం**

**సింగరేణి విజిలెన్స్ లో కొత్త**

# తొమ్మిదేళ్లుగా ఒకే విభాగంలో..

16 లో..

కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:
150 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన సింగరేణి సంస్థలో ఓ అధికారి తన స్వలాభం కోసం కొత్త సంప్రదాయానికి తెర లేపుతున్నారు. సంస్థ ఘనమైన చరిత్రలో ఎవరికి ఇలాంటి అదృష్టం దక్కి ఉండదని పలువురు ఆరోపిస్తున్నారు. విజిలెన్స్ విభాగంలో 9 ఏళ్లుగా పనిచేస్తున్న అధికారి మూడుసార్లు ప్రమోషన్ తీసుకున్నారు ప్రమోషన్ తో పాటు బదిలీ జరిగినా కూడా వెళ్లకుండా సీటును కాపాడుకునే ప్రయత్నం చేస్తూ ఒకే స్థానంలో దర్జాగా గడిపేస్తున్నారు దానికి తోడు కిద్దిస్తాయి సిబ్బంది ని వేధింపులకు గురిచేస్తూ రాక్షస ఆనందం పొందుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. బదిలీలు అయిన సీటు వదలని చంద్రుడు... సిరుల తల్లి సింగరేణి సంస్థలు అధికారి ని ఎన్నిసార్లు బదిలీ చేసిన తాను పనిచేస్తున్న శాఖలోనే ఉంటూ ఒకే చోట తొమ్మిదేళ్లుగా పాతుకుపోయారు. సీటుపై మక్కువ ఏమో తెలియదు కానీ



16వ పేజీలో...

# ప్రధాన రోడ్లలో ఫుట్‌పాత్ ఏర్పాటుకు చర్యలు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఫుట్ పాత్‌పై ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్ ట్రాక్ వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందించాలి**

ఖమ్మం, నవంబర్ 21, ప్రభాతవార్త:
నగరంలోని ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ లోని, తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి ఖమ్మం నగరంలో ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ల ఏర్పాటు, రోడ్డు ప్రమాదాల నియంత్రణ చర్యల గురించి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలో వైరా రోడ్డు, బైపాస్, ఇల్లందు రోడ్డు వంటి 8 ప్రధాన రోడ్లకు సంబంధించి ఫుట్ పాత్ ఏర్పాటుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. ఫుట్ పాత్ పై ఏర్పాటు చేయాల్సిన ప్లాంటేషన్, స్ట్రీట్ లైటింగ్, టైల్స్, సైకిల్

# కలెక్టర్‌కు వినతినందించిన గ్రంధాలయ ఛైర్మన్

మహదేవపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సరస్వతి అంత్య పుష్కరాల అభివృద్ధి పనుల సమీక్ష సమావేశానికి శుక్రవారం కాళేశ్వరంకు వచ్చారు. కాగా జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ కోట రాజబాపు పలు అభివృద్ధి పనుల విషయమై వినతి పత్రంను అందజేసి కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. శ్రీపాద స్టాచ్ నుండి గోదావరి ఒడ్డు వరకు ఇరువైపులా డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, చంద్రశేఖర ఆలయం నుండి నరసింహ తీర్థం వరకు రోడ్, కాళేశ్వరంలో గల ఉప దేవాలయాల అభివృద్ధి గురించి, చంద్రశేఖర ఆలయం, సోమేశ్వర ఆలయం, నరసింహ స్వామి ఆలయం, లోదేశ్వరాలయం, నల్లగొండ పోచమ్మ, పెళ్లి పోచమ్మ, నాగులమ్మ గుడి, అష్ట తీర్థాలు అభివృద్ధి గురించి, ఆది ముక్తీశ్వర



స్వామి దేవాలయం ప్రకారం, ప్రాచీన విగ్రహాలకు ఆడిటోరియం ఏర్పాటు, దేవాలయ ప్రాంగణంలో ఉద్యానవనం పిల్లల పార్క్ ఏర్పాటు, ఆలయం చుట్టూ మాడవీధులు అభివృద్ధి గురించి, అర్చక సిబ్బందికి బాత్రూంలు ఏర్పాటు, ఇతరత్రాలు, జ్ఞాన సరస్వతి ఘాట్ నుండి బ్రిడ్జ్ వరకు అష్ట తీర్థాలు కలుపుకొని కరకట్ట, ఘాట్ విస్తరణ రోడ్డు వేయడం అలాగే వాటర్ లెవల్‌ను చూసుకొని కరకట్ట పోయాలని, ప్రాంతీయ ప్రజలకు వచ్చేటటువంటి భక్తులు సౌకర్యార్థం 25పడకల ఆసుపత్రి ఏర్పాటు, స్థానిక గ్రామ పంచాయతీ జాతర సమయంలో పారిశుద్ధ్య కార్మికులకు 2షెడ్లు, అందులో భాగంగా 2 స్టార్ రూంల ఏర్పాటు, రెండు మినీ చెత్త వ్యాన్‌లు, కాళేశ్వరంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీలు పూర్తిగా డ్యామేజ్ అయినందున వాటిని పునరుద్ధరించుట గురించి వినతినందించినట్లు గ్రంధాలయ ఛైర్మన్ కోట రాజబాపు తెలిపారు.

## పుట్ట మధు అసత్యపు ఆరోపణలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

మహదేవపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో హరిత హోటల్‌లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..రామగుండం కమిషనరేట్‌లో సిబిఐ విచారణకు హాజరైన పుట్ట మధు విచారణ అనంతరం ప్రెస్ మీట్‌లో మాట్లాడిన మాటలు సుప్రీంకోర్టును ధిక్కరించినట్టు అవుతుందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. పుట్ట మధు నిజాలు తెలుసుకొని మాట్లాడాలని హితవు పలికారు. హత్య కేసులో విచారణ ఎదుర్కొంటున్న పుట్ట మధు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును విమర్శించడం తగదని, గట్టు వామనరావు, నాగమణి దంపతులను నడిరోడ్డుపై మీ అల్లుడు బిట్టు శీనుతో పాటు మరికొంతమంది నరికి హత్య చేసిన మాట నిజం కాద అని మధు నిరూపించాలని అన్నారు. నేరం రుజువు అయి శిక్ష పడుతుందనే భయంతో పుట్ట మధు బీసీ నినాదం ఎత్తుకొని బీసీ బిడ్డ అని ప్రగల్బాలు పలకడంలో ఆంతర్యం ఏమిటో వారికె తెలియాలని ఎద్దేవా చేశారు. మధు రాజకీయ జీవితం అంతమవుతుందని గ్రహించి మంత్రిపై అసత్యపు ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. బిట్టు శీను, పుట్ట మధు సిబిఐ విచారణలో దోషులుగా తేలుతారనే భయంతో అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని, ఈ ఆరోపణలని మంథని ప్రాంత ప్రజలు నమ్మే స్థితిలో లేరని పుట్ట మధు తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షులు మంచినీళ్ల దుర్గయ్య, మహదేవపూర్ మండల ఎస్సి సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, మహదేవపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వవేణి నగేష్ యాదవ్‌లు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో సినిమా షూటింగ్

మహదేవపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారిని బ్యాండ్ మేళం సినిమా బృందం సభ్యులు శుక్రవారం దర్శించుకున్నారు. కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఈనెల 27 నుండి 29 వరకు బ్యాండ్ మేళం సినిమా షూటింగ్ జరుగుతుందని, సినిమాలోని కీలక సన్నివేశాలు చిత్రీకరించడం జరుగుతుందని తెలిపారు. బ్యాండ్ మేళం సినిమాలో హీరో, హీరోయిన్‌గా కోర్టు సినిమా నటీనటులు నటిస్తారని వారు తెలిపారు. సినీ బృందంతోపాటు మహదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌కు ముగ్గురి ఎంపిక

మహదేవపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త



మహదేవపూర్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టుకు కాళేశ్వరం జిల్లాపరిషత్ పాఠశాల 10వ తరగతి చదువుతున్న నిట్టూరి అక్షయ, వడ్లకొండ నవ్యశ్రీ, 9వ తరగతి చదువుతున్న మహ్మద్ సనలు ఎంపికయ్యారు. వారి ఎంపికకు సహకరించిన ఉపాధ్యాయురాలు ఎ.సువర్ణను తోటి ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థుల స్థాయి మెరుగు పరచడానికి తీసుకుంటున్న చర్యలు, ఉపాధ్యాయుల కష్టం ఫలితాల రూపంలో దక్కడం గర్వకారణమని, త్వరలో జరుగబోయే జిల్లా స్థాయిలో కూడా ఎంపిక కావాలని ఆకాంక్షి ంచారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులను గైడ్ ఉపాధ్యాయురాలును పిల్లలను ఈ స్థాయిలో నిలబెట్టిన ఉపాధ్యాయులను అభినందించారు.

## బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

కాటారం, నవంబర్ 21, ప్రభాతవార్త

కాటారం మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ శుక్రవారం పరామర్శించారు. కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో తోడే రాజిరెడ్డి, ధర్మసాగర్ గ్రామంలో తోట ముత్తయ్య, దామెరకుంట గ్రామంలో కాయిత చిలకమ్మ, జిల్లెల బాపు ఇటీవల మరణించగ వారి కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పరామర్శించారు. ఆయన వెంట బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ పార్టీ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, పూర వెంకటేశ్వరరావు, కొండగొర్ల వెంకటస్వామి, గాలి సడవలి, నరివేద్రి శ్రీనివాస్, జక్కు శ్రవణ్, ఉప్పు సంతోష్, అయిలి రాజబాపు, తొంబర్ల రమణ, ములుకలపల్లి శ్రీలక్ష్మి చౌదరి, చిట్యాల సమ్మయ్య, గాజుల విక్రమ్ కుమార్, దుర్గయ్య, తూటి మనోహర్, బోడ తిరుపతి, గంట సమ్మయ్య, పెద్ది లక్ష్మయ్య, అజిమీరా దేవనాయక్, పాగే రజకర్, కొండ తిరుపతి, జిమ్మిడ వంశీ, జిల్లెల్ల శంకర్, కాయిత విఠల్, పల్లి శ్రీనివాస్, రాంశెట్టి రాజు, నర్సయ్య, ఆంజనేయులు



## సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయండి

(మొదటి పేజీ తరువాయి..)

తమ అభిప్రాయాలు, సూచనలను నేరుగా ఉద్యోగుల నుండి తీసుకోవాలనే ఉద్దేశం తో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తో సింగరేణి భవన్ నుండి శనివారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ సిఎండి కార్యక్రమం నిర్వహించబడునని జిఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవిత నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తమ విలువైన సలహాలను, ఫిర్యాదులను ఫోన్ ద్వారా 04023311338 నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయగలరు.

## సత్తుపల్లి ఏసీపీగా ఐపీఎస్ అధికారానికి పోస్టింగ్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త

ఖమ్మం పోలీస్ కమిషనరేట్ సత్తుపల్లి ఏసీపీగా ఐపీఎస్ అధికారిని నియమిస్తూ శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో 32 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ లో సత్తుపల్లి ఏసిపి గా యాదవ్ వసుందర ఫారేబి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. 2023 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన యాదవ్ వసుందర ఫారేబి ప్రస్తుతం గ్రేహౌండ్స్ ఏఎస్పీగా ఉన్న ఆమెకు సత్తుపల్లి ఏసిపిగా పోస్టింగ్ కల్పించారు. ఇక్కడ పనిచేస్తున్న ఏసిపి రఘును బదిలీ చేసి ఇంకా ఎలాంటి పోస్టింగ్ ఇవ్వలేదు.

## అక్రమ వసూళ్లను అరికట్టండి

**-క్వారీ యజమానులపై చర్యలు తీసుకోవాలి**

**-కలెక్టర్‌కు వినతినందించిన బిజెపి మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్**

మహదేవపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలకేంద్రంలో ఉన్నటువంటి ఇసుక క్వారీలలో క్వారీ కాంట్రాక్టర్లు లోడింగ్ పేరుతో ఇష్ట రాజ్యాంగ, అక్రమంగా లారీ డ్రైవర్ల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని మహదేవపూర్ మండల బిజెపి అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ అన్నారు. శుక్రవారం కాళేశ్వరం వచ్చిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతి పత్రం సమర్పించారు. ఒక్కో క్వారికి రూ.4వేల నుండి 5వేల వరకు వసూలు చేసి దండుకుంటున్నారని, ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని కలెక్టర్‌కు తెలిపారు. అక్రమంగా లోడింగ్ చార్జి పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న క్వారీ యజమానులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. బిజెపి నాయకులు దడిగెల వెంకటేష్, కొక్కు రాకేష్, పిట్టల మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సాబ్ జరా దేకో...!

**-కలెక్టర్ సార్ వచ్చారని తెరిచారు..**

మహదేవపూర్, నవంబర్ 21, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో మే నెలలో నిర్వహించిన సరస్వతి పుష్కరాలలో సరస్వతి ఘాట్ వద్ద నిర్మించిన శాశ్వత మరుగుదొడ్లు కొన్ని రోజులుగా నిరుపయోగంగా దర్శనమిచ్చాయి. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సెప్టెంబర్ నెలలో ఆలయ అధికారులకు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేసి అప్పజెప్పారు. శుక్రవారం కాళేశ్వరం సరస్వతి అంత్య పుష్కరాల అభివృద్ధి పనుల సమీక్ష సమావేశానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వస్తున్నారని తెలిసి ఆగమేగాలతో శాశ్వత మరుగుదొడ్లను ఆలయ అధికారులు ఓపెన్ చేసి ఉంచారు. నిత్యం వేల సంఖ్యలో దర్శనానికి వస్తున్న భక్తులకు మరుగుదొడ్ల నిర్మాణం పూర్తయిన అందుబాటులోకి రాకపోవడంతో స్నానాలు ఆచరించే భక్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఇకనుండి మరుగుదొడ్లను వాడకంలోకి తీసుకువచ్చి సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.

## పొరుగువారి హక్కులు పుస్తకావిష్కరణ




సారపాక, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లో శుక్రవారం జమాతే ఇస్లామీ హింద్ పట్టణ అధ్యక్షులు జనాబ్ జహీర్ పాషా ఆధ్వర్యంలో కమిటీ సభ్యులతో కలిసి సాజిదా మజీద్ లో పుస్తకం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమాత్ఇస్లామీ హింద్ పొరుగువారి హక్కుల గురించి అవగాహన పెంచడానికి సమాజ బంధాలను బలోపేతం చేయడానికి ఒక జాతీయ ప్రచారాన్ని ప్రారంభించామని తెలియజేశారు. ఈ కార్యక్రమం ఈనెల 21 నుండి 30వ తేదీ వరకునిర్వహించనున్నట్లు వివరించారు. ఈ ప్రచారం పొరుగువారి హక్కుల గురించి అవగాహనను పెంచడం, ఒంటరితనాన్ని తగ్గించడం,సామాజిక సామరస్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది.అన్నారు నేటి ఆధునిక సమాజంలో ఒకే చోట నివాసం ఉంటున్న వారిలో ఒకరితో ఒకరికి ఏమాత్రం సంబంధాలు ఉండటం లేదన్నారు ఇలాంటి తరుణంలో జమాతే ఇస్లామీ హింద్ జాతీయస్థాయిలో ఉద్యమాన్ని చేపట్టి మనుషుల మధ్య ఉండాల్సిన ప్రేమ అనురాగం ఒకరికొకరు అందించుకునే సహాయ సహకారాలు గుర్తు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ సైదుద్దీన్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జోరుగా సిపిఐ సభ్యత్వం నమోదు



బూర్గంపహాడ్, నవంబర్ 22, ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం లోని మోతే పంచాయతీ చింత గుంపు ఎస్టీ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సభ్యత్వం నమోదు శుక్రవారం సిపిఐ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని శతజయంతి ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా 5 లక్షల జనాభాతో 45 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు. పేదల పక్షాన పోరాడే పార్టీ సిపిఐ అని ఎన్నో ఉద్యమాలలో ప్రజల కొరకు ప్రాణాలు అర్పించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉందని ప్రతి ఒక్కరూ డిసెంబర్ 26న ఖమ్మం బహిరంగ సభకు హాజరై విజయవంత చేయాలని పిలుపునిచ్చారు.

## జన విజ్ఞాన టాలెంట్ టెస్ట్‌లో సూదిరెడ్డి విద్యార్థులు ప్రతిభ

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :





జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం దుమ్ముగూడెంలోని దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో సూదిరెడ్డి నాగిరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం పాఠశాల నుండి ఇంగ్లీష్ మీడియం,తెలుగు మీడియం విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఇంగ్లీష్ మీడియం నుంచి సోయం సానియా, రాచకొండ మహిత, పూజారి దేవి ప్రియ, తెలుగు మీడియం నుంచి పెనుగొండ రక్షిత, కొమరం ప్రశాంత్, పొడిశెట్టి కార్తీక్ ఎంపికయ్యారు. ఈ విద్యార్థులు దుమ్ముగూడెం మండలం తరపున నవంబర్ 28న కొత్తగూడెంలో జరిగే జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో పాల్గొననున్నారు. ఎంపిక కాబడిన ఈ విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి సమ్మయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నర్సాపురం ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు చేతులు మీదుగా ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ .. ఈ విజయానికి కారుకులైన పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.

### - ద్వితీయ స్థానంలో పర్ణశాల విద్యార్థులు

జన విజ్ఞాన వేదిక నిర్వహించిన చెకుముకి పోటీల్లో పర్ణశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్దులు ద్వితీయ బహుమతిని సాధించారు. డీ.సంజన, డీ.చైతన్య, ఎస్.ఆనందవల్లీ అనే విద్యార్థులు ద్వితీయ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కోటేశ్వరి, బీ.శ్రీనివాసరావు, టాలెంట్ టెస్టు కో.ఆర్డినేటర్ ఏ.జే.ప్రభాకర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాడబలిజ మత్స్యకారులకు ప్రభుత్వం పథకాలు అందించాలి



దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

వాడబలిజ లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని వాడబలిజ నాయకుడు యాంబడి అర్జునరావు కోరారు .శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం వాడబలిజ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సున్నంబట్టి గోదావరి నదిలో పడవలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్జునరావు మాట్లాడుతూ.... ప్రభుత్వం మత్స్యకార సొసైటీ నుండి సంక్షేమ పథకాలను అందచేయాలన్నారు. వాడబలిజ కులస్థులకు చేప పిల్లల పెంపకం, చెరువుల నిర్వహణకు ఈ ఏజెన్సీలో అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాము, కుమారస్వామి,దామోదర్,నరసింహారావు, టేకుల నరసింహారావు,గంగరాజు, శ్రీను, అనిల్,నాగరాజు,వాసు పాల్గొన్నారు.

## అదృశ్యమైన ఆశ్రమ విద్యార్థుల కథ సుఖాంతం

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న ఇద్దరి విద్యార్థినీలు గత వారం రోజుల క్రితం బ్యాంకు పనిమీద వెళ్ళి అప్పటి నుంచి అదృశ్యమైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. దీనిపై విద్యార్థినీల తల్లిదండ్రులు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ... అదృశ్యమైన విద్యార్థులు తాము బంధువుల ఇంటి వద్ద ఉన్నామని సమాచారాన్ని తల్లిదండ్రులకు చేరవేశారు. దీంతో అదృశ్యమైన బాలికల కథ సుఖాంతం అయ్యింది.

## అనధికారికా ర్యాంపుల వద్ద ట్రంచ్

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఉన్న అనధికారిక ర్యాంపు వద్ద శుక్రవారం మండల అధికారులు జెసిబి సహాయంతో ట్రంచ్ కొట్టారు. తాసిల్దార్ ప్రసాద్ ఎస్సై మేడాప్రసాద్ అదనపు ఎస్సై నాగ బిక్షంల తో కలిసి మండల వ్యాప్తంగా ఉన్న గొమ్మూరు, సారపాక బ్రిడ్జి కింద, మండల కేంద్రంలోని దోమల వాగు దగ్గర జెసిబి తో గోతులు తీయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీసిన గోతులను పూడ్చి ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయడానికి వెనకాడమని హెచ్చరించారు.






## ఐఎల్‌పీ ఆధ్వర్యంలో విద్యార్థులకు కేరీర్‌గైడెన్స్‌పై అవగాహన



భద్రాచలంటౌన్,ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో ఇండియా లిటరసీ ప్రాజెక్టు (ఐఎల్‌పీ) ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల ట్రైనర్ ఎం.డీ.ఖాసీం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఎస్‌వో లీల మాట్లాడుతూ .. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో చేరుకోవాల్సిన గోల్స్‌పై స్పష్టత పొందుతారని,అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ఎలాగో తెలుసుకుంటారని,తమ ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా సరైన కెరీర్ ఎలా ఎంచుకోవాలో అవగాహన కలుగుతుందని పేర్కొన్నారు.ఇటువంటి విలువైన కార్యక్రమాన్ని మా పాఠశాలలో నిర్వహించినందుకు ముఖ్యంగా డీఈవో ,భద్రాచలం ఎంఈఓ రమలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు. అనంతరం సైకోమెట్రిక్ టెస్ట్ కూడా నిర్వహించారు. ఇండియా లిట్రసి ప్రాజెక్ట్ హైదరాబాద్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్, స్టేట్ కోఆర్డినేటర్ వాసుదేవ, ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్యామ్, కాలువల మరమ్మత్తుల పనులు త్వరిత గతిన చేయించండి

### -ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా.తెల్లం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

తాలిపేరు ప్రాజెక్టు డ్యాం, కాలువలపై అగ్రిమెంట్ అయిన పనులుచేయించుటకు, రెండవ పంటకు నీటి పంపిణీ అంశాల చర్చించే నిమిత్తం 3వ జోన్ ఆయకట్టు రైతులతో ఈ నెల 13వ తేదీన నర్సాపురం రైతు వేదికలో రైతులు, ఇరిగేషన్ శాఖ అధికారులతో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అధ్యక్షతన సమావేశం నిర్వహించిన విషయం విధితమే. ఈ తరుణంలో శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇరిగేషన్ శాఖ చర్చించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని అన్ని జోన్‌లు (జోన్ 1,2,3)లో ప్రస్తుతం ఉన్న ఆరుతడి పంటలకు జనవరి నెల చివరి వరకు నీటిని అందించి తదనంతరం డ్యామ్, కాలువల మరమ్మత్తుల పనులు త్వరిత గతిన చేయించమని ఆదేశించారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం రెండవ పంటకు (రబీ) 3వ జోన్ గల పంటలకు నీరిచేనచ విధంగా నిర్ణయించారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ ఎస్.ఏ.జానీ, డీఈఈలు తిరుపతి, మధుసూదన్‌రావు, రైతులు వీ.కోటేశ్వరరావు, లంక అబ్బులు, రావులపల్లి రవికుమార్, సీపీఐ నాయకులు, తాలిపేరు ప్రాజెక్టు సిబ్బంది, పాల్గొన్నారు.

## లక్కీడ్రా పేరుతో ఘరానా మోసం

- 500 రూపాయలకే 30 లక్షల ఫ్లాట్ అంటూ ప్రచారం
- కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- లక్కీడ్రా, స్కీముల వలలో పడి ప్రజలు మోసపోవద్దు
- ఖమ్మం వన్ టౌన్ సిఐ కరుణాకర్



ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త: లక్కీ డ్రా పేరుతో 500 రూపాయలకే 536 గజాల స్థలం ఇస్తామంటూ ప్రచారం చేస్తూ ఎలాంటి అనుమతులు లేకుండా ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్న ఓ ముఠా ఆట కట్టించారు ఖమ్మం వన్ టౌన్ పోలీసులు. సంక్రాంతి బంపర్ డ్రా పేరుతో ఖమ్మం నగరంలోని స్తంభాన్ని నగర్ ప్రాంతంలో కార్యాలయం ఏర్పాటు చేసి, ఏజెంట్లను నియమించుకొని, సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేసుకుంటూ.. అనధికారిక వసూళ్ళకు పాల్పడుతున్న వ్యక్తులను ఖమ్మం వన్ టౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే.. స్తంభానినగర్ లో రెడ్డి బోయిన నిలయం అనే అపార్ట్మెంట్ ఫ్లాట్ నంబర్102 లో నివాసం ఉంటున్న ఆలస్యం వినయ్ కుమార్ అనే వ్యక్తి లక్కీ డ్రా లో 500 రూపాయలకే 30 లక్షల ప్లాటు అంటూ ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారనే సమాచారంతో ఖమ్మం 1టౌన్ ఎస్ఐ, మోలానా ఆలస్యం వినయ్ కుమార్ ని అదుపులోకి తీసుకొని విచారించ్చడ తో.. విచారణలో నిందితుడు ఆలస్యం వినయ్ కుమార్ వినయ్ 24సం.లు ప్రజలను మోసగించాలనే ఉద్దేశంతో ఎటువంటి పర్మిషన్ లేకుండా లాటరీ స్కీం కి సంబంధించిన బుక్స్ ప్రింట్ చేపించుకొని, ఒక్కొక్క రిసిప్ట్ కి 500 రూపాయలు తీసుకుంటూ లాటరీలో గెలిస్తే మీకు ల్యాండ్ వస్తుంది అని చెప్పి మోసం చేస్తున్నాడని తెలిపారు. తన తల్లి అయిన ఆలస్యం నాగమణి పేరు మీద నెరడ గ్రామం చింతకాని మండలానికి చెందిన చింతల అనూష పేరు మీద ఉన్న 56324 ఎస్క్వా.ఫైడ్స్ స్థలాన్ని కొని రిజిస్ట్రేషన్ (డి.నెం:4990/2024) చేపించాడని, వాస్తవానికి ఆ స్థలం విలువ అంత లేకపోయినా వినయ్ కుమార్ ఐకేఫ్ హోమ్ లోన్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్యాంక్ నుండి తనకా లోన్ తీసుకుని, ల్యాండ్ ని 20 లక్షల రూపాయలకు కొన్నట్లు చూపించి రిజిస్ట్రేషన్ చేపించాడని, కానీ నిందితుడు వాస్తవానికి వారికి ల్యాండ్ అమ్మిన చింతల అనూష కు 7 లక్షల మాత్రమే చెల్లించినాడని తెలిపారు.సదరు నిందితుడు కొన్న ల్యాండ్ యందు ఒక నాలుగు గదుల రేకుల షెడ్డు వేసి ప్రజలని ఈ ల్యాండ్ ఎక్కువ రేటు ఉంది అని నమ్మించాలని ముందు నుంచి పథకం వేసుకున్నాడన్నారు. పథకం ప్రకారం నిందితుడు ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో 50 పుస్తకాలు"2026 సంక్రాంతి మెగా బంపర్ ఆఫర్ లక్కీ డ్రా, 500 రూపాయలకే 563 గజాల స్థలము తూర్పు ఫేసింగ్ గల ఓపెన్ ప్లాటు(సుమారు 30 లక్షలు విలువ)" అని ప్రింట్ చేయించినాడు అని అన్నారు. లక్కీ డ్రాకు సంబంధించి తను ఎటువంటి లైసెన్సు తీసుకోలేదని, ఒక్కొక్క పుస్తకంలో 100 పేజీలు చొప్పున మొత్తం 50 పుస్తకాలు కలిపి 5000 పేజీలు అవుతాయి ని, ఒక్కొక్క పేజీ కి 500 రూపాయలు చొప్పున 5000 పేజీలకి 25 లక్షల రూపాయలు వస్తాయని ప్లాన్ వేసుకుని దీన్ని అమలు చేయడానికి, ప్రచారం నిమిత్తం మరియు టోకెన్లు అమ్ము నిమిత్తం ఒక 13 మందిని ఒక 500 రూపాయల టోకెన్ కి 50 రూపాయలు చొప్పున కమిషన్ ఇస్తానని చెప్పి నియమించుకు న్నాడని తెలిపారు. నియమించుకున్న 13 మంది వ్యక్తులకు 23 లక్కీ డ్రా పుస్తకాలు ఇచ్చి మిగిలిన పుస్తకాలని నిందితుడు వినయ్ కుమార్ తన వద్ద ఉంచుకున్నాడని, వినయ్ కుమార్ ఇప్పటివరకు 533 మందికి టోకెన్లను అమ్మి 2,66,500/ పొందినాడన్నారు. నిందితుడి వద్ద నుంచి 27 లక్కీ డ్రా పుస్తకాలు, 533 రిసిప్టులు మరియు నిందితుడి సెల్ ఫోన్ ని సీజ్ చేయడం జరిగిందని, అతనితోపాటు మరో 13 మందిని అరెస్టు చేసినట్లు సిఐ కరుణాకర్ తెలిపారు. అదుపులోకి తీసుకున్న ముద్దాయిలను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచడం జరుగుతుందని సీఐ తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఏ 1 : ఆలస్యం వినయ్ కుమార్ వినయ్ ఆర్/ఓ: వి.వెంకటాయ పాలెం, రఘునాథపాలెం మండలం, ఖమ్మం. ఏ2: బీ. వీరభద్రం కైకొండాయి గూడెం. ఏ3: నజీర్ పాషా ముదిగొండ. ఏ4: సందీప్ చర్చి కాంపౌండ్, ఖమ్మం. ఏ5: శి. సాయి తేజ గిశీటీ కాలనీ, ఖానాపురం హవేలీ, ఖమ్మం. ఏ6: ఒరుగంటి రాము. ఏ7: ఇండ్ల రాజా తనికెళ్ళ, కొనిజర్ల మండలం. ఏ8: కోటేశ్వరరావు, వెంకటాపురం, ముదిగొండ. ఏ9: బత్తుల వీరబాబు, తుమ్మలపల్లి, కొనిజర్ల మండలం. ఏ10: సైదాచారి, వైరా. ఏ11: దేవా మంగాపురం తండా, నేలకొండపల్లి. ఏ12: శ్రీను అల్లీపురం, ఖమ్మం. ఏ13: పంది. వెంకన్న. ఏ14: వెంకటేష్ వెంకీ స్వామి నాయుడుపేట, ఖమ్మం.లు ఉన్నారు. స్కీముల పేరుతో మోసపోవద్దు. సిఐ కరుణాకర్. లక్కీ డ్రా లు స్కీముల పేరుతో ప్రజలు ఎవరు మోసపోవద్దని, ఇలాంటి వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఖమ్మం వన్ టౌన్ సిఐ కరుణాకర్ అన్నారు. ఇలాంటి వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కు గాని, సమీప పోలీస్ స్టేషన్లో కాని సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. ఉద్దేశపూర్వకంగా ప్రజలను మోసం చేసే వ్యక్తులపై కఠినంగా వ్యవహరిస్తారమని సిఐ కరుణాకర్ హెచ్చరించారు.

## చికిత్సపొందుతూ మహిళ మృతి

గుండాల, నవంబర్ 21 ప్రభాతవార్త : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం పొంబాపురం గ్రామానికి చెందిన మెస్సు సమ్మయ్య తన భార్య పిల్లలతో గత కొంత కాలంగా గుండాలలో కూలీ పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా గురువారం తన భార్యతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంట్లో నుంచి బయటకు వెళ్తుండగా చెట్టుపల్లి పంచాయితీ గొరకల మడుగు గ్రామానికి చెందిన యువకుడు ద్విచక్ర వాహనంపై అతివేగంతో వస్తూ వారిని ఢీ కొట్టాడు. దీంతో సమ్మయ్య భార్య యశోద (26) తలకు తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే 108 ద్వారా గుండాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి ములుగు ఏరియా ఆసుపత్రికి అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్రవారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు.

## దొంగను అరెస్ట్ చేసిన టు టౌన్ సీఐ

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 21 ప్రభాతవార్త: గత నెల 13న రాత్రి సమయంలో నాగయ్య గడ్డలో మామిడి శెట్టి శ్రీదేవి ఇంటిలో రాత్రిపూట తలుపులు పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న బంగారు వస్తువులు దొంగిలించిన నాగయ్య గడ్డకు చెందిన వేముల సంపత్ ను శుక్రవారం 2 టౌన్ పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో 14 నెంబర్ బస్తి వద్ద వెటర్నరీ ఆసుపత్రి ఎదురుగా కొత్తగూడెం టూ టౌన్ సిఐ ప్రతాప్, ఎస్సై మనిషా, సిబ్బంది బుజ్జి రాములు ,రాజా, ప్రశాంత్ లు వాహనముల తనిఖీ చేయుచుండగా అటుగా వస్తున్నా ముద్దాయి వేముల సంపత్ పోలీసులను చూసి పారిపోబోగా సిఐ సిబ్బందితో వెంబడించి పట్టుకొని విచారించారు. మామిడిశెట్టి శ్రీదేవి ఇంట్లో తాను మరి ఒక వ్యక్తి కలిసి దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. తాను దొంగతనం చేసిన బంగారు ఉంగరం మూడు గ్రాముల బరువు గలదానిని పోలీసు వారికి చూపించి దానిని అమ్ముకొనుటకు వెళుతున్నానని సిఐ తో చెప్పగా ఇరువురు పంచుల సమక్షంలో పంచనామా జరిపి అతనిని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి రిమాండ్ రిపోర్టు తయారుచేసి కోర్టుకు పంపించినారు.

## అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్

కొత్తగూడెం క్రైమ్, నవంబర్ 21 ప్రభాతవార్త : భద్రాద్రి కొత్తగూడెం అడిషనల్ ఎస్పీగా అవినాష్ కుమార్ నియమితులు అయ్యారు. కొత్తగూడెం ఓఎస్డిని బదిలీ చేశారు.

## కమ్యూనిస్టుల ఐక్యతతోనే బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట

- మతోన్మాదాన్ని తరమికొట్టకుంటే దేశం అదోగతి పాలు
- సహజ సంపదను కొల్లగొట్టే కుట్ర
- ఆపరేషన్ కగార్ పేరుతో మారణహోమం
- మావోయిస్టుల హత్యలపై న్యాయవిచారణ జరపాలి
- సిపిఐ వందేళ్ల ఉత్సావాలు ప్రజాపోరాటాలకు ప్రేరణ కావాలి
- ఐదు లక్షలమందితో శతాబ్ది ఉత్సవాల ముగింపు బహిరంగ సభ
- కూనంనేని, నెల్లికంటి







కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త: మతోన్మాద ఆగడాలను అట్టుకట్ట వేయకుంటే దేశం అదోగతి పాలవుతుందని, మితిమీరుతున్న మత ఛాందస వాదాన్ని నిలువరించేందుకు కమ్యూనిస్టుల ఐక్యత అనివార్యమని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ ఏ కూనంనేని సాంబశివరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంఎల్సి నెల్లికంటి సత్యం పిలుపునిచ్చారు. సిపిఐ శతవసంత ఉత్సవాలను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల్ నుండి ప్రారంభమైన ప్రచార జాత శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని జూలూరుపాడు మండలంలోనికి ప్రవేశించింది. నాయకులగూడెం వద్ద తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమారి రామయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించిన అనంతరం సుజాతనగర్ మండలం మీదుగా కొత్తగూడెం నియోజకవర్గ కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఐ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. కొత్తగూడెం పట్టణం పురవీధుల్లో భారీ ర్యాలీ ప్రదర్శన సాగింది. అనంతరం జరిగిన బహిరంగ సభలో కూనంనేని, నెల్లికంటి మాట్లాడారు. దేశప్రజలపై మతజోక్యం నానాటికీ పెరిగిపోతోందని, భిన్న సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమైన భారతావనిలో కులమాతల చ్చు రేపుతూ ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఓట్లచోరికి పాల్పడుతూ బిజేపి అధికార దర్పాన్ని ప్రదర్శిస్తోందని, దేశంలో ఓటాన్ అకౌంట్ పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు. సిపిఐది దేశంలో వందేళ్ల ఘన చరిత్ర అని, ఆ నాటి నుండి నేటి వరకు ప్రజలతో మమేకంపై ఉన్న ఏకైక పార్టీ అని చెప్పారు. దేశస్వాతంత్ర్య సమరంలో ప్రజలను చైతన్య పరుస్తూ బ్రిటీష్ సామ్రాజ్య వాదుల నుండి దేశాన్ని దక్కించుకునేందుకు చారిత్రాత్మక పాత్ర పోషించిందన్నారు. ఇంతటి కీర్తి గల సీపీఐ చరిత్ర, త్యాగాలు, పోరాటాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అమరుల త్యాగాల స్ఫూర్తి మరో వందేళ్ల పాటు ప్రజాక్షేత్రంలో పోరాట పటిమతో ముందుకు సాగుదామని చెప్పారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, ఎం బాలమల్లేశ్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవుల్లో ఉన్న సహజ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు మోదీ సర్కార్ మావోయిస్టులను బూటకపు ఎన్ కౌంటర్లు చేస్తోందని, వారిని ముందుగానే పట్టుకుని చిత్రహింసలకు గురిచేసి అతిదగ్గరినుండి కాల్చి చంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమ్యూనిస్టులను పతనం చేయాలని చూసిన వారు ఎందరో కాలగర్భంలో కలిసిపోయారని, దౌర్జన్యాలు, హత్యలకు పాల్పడుతూ వ్యక్తులను చంపినా ఉద్యమ శక్తి బ్రతికే ఉంటుందన్నారు. తాము లొంగిపోతామని పదేపదే మావోయిస్టులు చెబుతున్నప్పటికీ తాము విధింన 2026 మార్చి నెలాఖ గడువునాటికి అంతం చేస్తామని బహిరంగ ప్రకటనలు చేస్తూ చంపడమే ధ్యేయంగా పెట్టుకున్నారని మండిపడుతున్నారు. ప్రక్కనే ఉన్న పాకిస్తాన్తో శాంతిచర్చలకు అంగీకరించిన వారు. మన దేశ పౌరులతో ఎందుకు చర్చలకు ఒప్పుకోరని ప్రశ్నించారు. కేంద్రప్రభుత్వం ఎన్ కౌంటర్ల పేరిట సాగిస్తున్న హత్యలపై న్యాయవిచారణ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఐ భద్రాద్రి, ఖమ్మం జిల్లా కార్యదర్శులు ఎస్ కె సాబీర్ పాషా, దండి సురేష్ మాట్లాడుతూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని సాగుతున్న ప్రచారజాత కొత్తగూడెంతో ముగిసిందని, డిసెంబర్ 26న ఉద్యమాల ఖిల్లా ఖమ్మం జిల్లా కేంద్రంలో ఐదు లక్షల మందితో జరిగే శతవసంత ముగింపు సభను జయప్రదం చేయాలని, ఇందు కోసం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున కృషి చేయాలని కోరారు. ఈ వేడుకకు 45 దేశాల నుండి ప్రతినిధులు, దేశవిదేశాల నుండి కవులు, కళాకారులు, మేధావులు, తరలివస్తున్నారన్నారు. జరగనున్న ఈ వేడుక దేశచరిత్రలోనే సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. కమ్యూనిస్టుల పని అయిపోయింది అంటూ అవకాలు చెవాకులు పేలిన వారి నోళ్ల మూతపడేలా, కనీవినీవిరుగని రీతిలో ఈ శతవసంత ముగింపు సభ జరగనుందన్నారు. చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి అధ్యక్షతన జరిగిన సభలో నాయకులుల కంచర్ల జమలయ్య, జి వీరస్వామి, భూక్య దాస్రు, కందుల భాస్కర్, చంద్ర నరేంద్ర కుమార్, ఎస్ కె ఫహీమ్, కొమారి హనుమంతరావు, గెద్దాడు నగేష్, వంగా వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు ఎస్సీ రమణమూర్తి, నెరేళ్ల రమేష్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మాచర్ల శ్రీనివాస్ పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# జూడో క్రీడలో గుగులోత్ చరణ్ ప్రతిభ...

## - అభినందించిన సీఎం

**కొత్తగూడెం టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త:**

ఈనెల 14 నుండి 22 వరకు ఒరిస్సా రాష్ట్రంలో జరిగిన జాతీయస్థాయి ఈ.ఎం.ఆర్.ఎస్ అండర్ 19 విభాగం లో జూడో క్రీడలో తెలంగాణ రాష్ట్రం తరఫున పాల్గొన్న టేకులపల్లి మండలంలోని 9వ మైలు తండా గూగులోత్ బన్సిలాల్,చిన్ని ల కుమారుడు ప్రతిభ కనపరిచాడు. టేకులపల్లి లోని ఈఎంఆర్ఎస్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గుగులోత్ చరణ్ జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థిని, పిఈటి



మహేష్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మంత్రి అట్లూరి లక్ష్మణ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ పాల్గొనడం జరిగింది.

# కలెక్టర్ మార్గదర్శకంలో విపత్తు ప్రణాళిక హ్యాండ్‌బుక్ రూపకల్పన

## - జిల్లాలో ఇండియా హౌస్ బృందం విస్తృత పర్యటన

**కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:**

జిల్లా విపత్తు కార్యాచరణ ప్రణాళిక హ్యాండ్‌బుక్‌ను శాస్త్రీయ ఆధారాలతో, క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా రూపొందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. కలెక్టర్ సూచించిన దిశలో, ఇండియా హౌస్ ప్రతినిధి బృందం శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విస్తృత స్థాయి క్షేత్ర పర్యటన నిర్వహించింది. జాహ్నవి, సోనల్ ఘోడ్గే, మురళి (డిప్యూటీ కలెక్టర్) లతో కూడిన ఈ బృందం సహజ వనరులు, పర్యావరణ వ్యవస్థ, అడవి సంరక్షణ, పరిశ్రమల ప్రభావం, వాతావరణ మార్పుల నేపథ్యం వంటి అంశాలను పరిశీలిస్తూ పలు ప్రాంతాలలో ప్రత్యక్ష సమాచారం సేకరించింది. పర్యటనలో భాగంగా ముందుగా సింగరేణి ఆధ్వర్యంలో నడుస్తున్న నర్సరీలను సందర్శించిన బృందం, గనుల తవ్వకాల వల్ల కోల్పోయిన అడవులను పునరుద్ధరించేందుకు చేపడుతున్న పునర్వనీకరణ చర్యలు, శాస్త్రీయ పద్ధతుల్లో పెంచుతున్న వివిధ జాతుల మొక్కలు, పునరావాసం చేసిన గనుల ప్రాంతాల్లో అమలు చేస్తున్న జీవవైవిధ్యం సంరక్షణ కార్యక్రమాలపై అధికారులు ఇచ్చిన వివరాలను సమగ్రంగా పరిశీలించింది. పర్యావరణ పరిరక్షణ చర్యలలో సింగరేణి సంస్థ చేపడుతున్న నాణ్యతా ప్రమాణాలను కూడా బృందం అధ్యయనం చేసింది. తదుపరి కిన్నెరసాని అభయారణ్యం మరియు కిన్నెరసాని డ్యామ్‌ను సందర్శించిన బృందం, అభయారణ్యంలో అరుదైన వృక్షజాతులు,



జంతువులు, అడవి సంరక్షణ పథకాలు, అడవుల నరికివేత వల్ల వాతావరణ మార్పులపై పడుతున్న ప్రభావం వంటి అంశాలను అటవీ అధికారులు వివరించారు. కిన్నెరసాని డ్యామ్ వద్ద నీటి నిల్వలు, వరద నియంత్రణ వ్యవస్థ, జలవనరుల నిర్వహణ విధానాలు, డ్యామ్ భద్రతా ప్రమాణాలను బృందం సమీక్షించింది. అటవీ శాఖ అధికారి కృష్ణగౌడ్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో అడవుల ప్రస్తుత స్థితి, అక్రమ వృక్ష నరికివేత నియంత్రణ చర్యలు, వాతావరణ మార్పులతో సంభవించే సహజ విపత్తుల ప్రభావం, వరదలు మరియు నేల ధూపాన్ని నిరోధించేందుకు చేపట్టాల్సిన వ్యూహాలపై విస్తృతంగా చర్చించారు. మాదారం గ్రామంలోని నాయకపోడు మాస్క్ తయారీ కేంద్రాన్ని పరిశీలించిన సందర్భంగా, మాస్క్ తయారీలో వినియోగించే చెక్క మూలాలు, వాటి వల్ల అడవులపై పడే ప్రభావం, పర్యావరణ హిత ప్రత్యామ్నాయాల అమలు వంటి అంశాలను బృందం సమీక్షి ంచింది. అనంతరం దమ్మపేటలోని ఆయిల్ పామ్ పరిశ్రమను సందర్శించి, ఉత్పత్తి విధానాలు, పరిశ్రమ వ్యర్థాల నిర్వహణ, కాలుష్య నియంత్రణ చర్యలపై అధికారులు అందించిన వివరాలను అధ్యయనం చేశారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# పోస్టల్ సిబ్బంది నిరక్ష్యమ్లే కారణం...

## - సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి...

**లక్షీ మ్రదేవిపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త:**

పోస్టల్ సిబ్బంది నిరక్ష ్యంతో తాను జాబ్ నష్టపోయానని మండలంలోని కొత్త చింతకుంట గ్రామానికి చెందిన కొర్స శరత్ బాబు గోడు వెళ్లిబోసుకున్నాడు. తనకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీఐ కమీషనర్ దగ్గర నుండి ఎస్సై జాబ్ కి సంబందించిన లెటర్ గతనెల 17 న పంపించడం జరిగింది. ఆ లెటర్ను గత నెల 22 న కొత్తచింతకుంట (బిఓ) దగ్గరకు రావడం జరిగింది. కానీ కొత్తచింతకుంట (బిఓ) శివాని, బంగారుచెలక (బిఓ) స్వాతి, ఇద్దరు కలిసి గతనెల 24 న మీకు డెలివరీ చేసినట్లు గా రిపోర్ట్ పంపించారు.. కానీ నాకు ఆ లెటర్ ఇవ్వలేదు. అందువలన గత నెల 28 నాకు కమిషనర్ దగ్గర కేస్ హియరింగ్ ఉంది. కానీ కొత్తచింతకుంట (బిఓ), బంగారుచెలక (బిఓ) వాళ్ళు నాకు లెటర్ ను ఈనెల 1 న ఇవ్వడం వల్లన తాను కేస్ హియరింగ్ కి వెళ్లలేకపోయాను. ఈనెల 1 న నాకు లెటర్ ఇవ్వడం వలన నేను రిసీవ్డ్ సంతకం చేయలేదు. గతంలో కూడా ఇలాగే లేటుగా లెటర్ ఇచ్చారు. వాళ్ళు ఏ రోజు లెటర్ ఆ రోజు ఇవ్వకుండా అన్ని పోగు చేసుకొని నెలలో ఒకరోజు ఇస్తున్నారు. అదికూడా వాళ్ళు ఆర్డీ పాలసీ కట్టించుకోవడానికి వచ్చినపుడు మాత్రమే లెటర్స్ ఇవ్వడం జరుగుతుంది. అలా ఇవ్వడం వలన మా లాంటి చుదువుకునే విద్యార్థులకు ఎమర్జెన్సీ లెటర్స్ ఇవ్వకపోవడం వలన జాబ్ కి సంబందించిన విషయంలో కూడా కరెక్ట్ సమయం లోపల వెళ్లలేక పోతున్నాము. గత నెల 22 నుండి ఈనెల 1 వరకు పది రోజులు లేట్ గా ఇవ్వడం వలన నేను నా ఎస్సై జాబ్ కి సంబందించిన కేస్ కు నేను ఆర్టిఐ కమీషనర్ దగ్గర అటెండ్ అవ్వలేకపోయాను. సదరు సిబ్బందిపై చట్టారీత్యా చర్యలు తీసుకోగలరని కోరారు. మరల తనకు జరిగిన అన్యాయం ఏ విద్యార్థికి జరగకూడదని మనసుపూర్తిగా కోరుకుంటున్నాను.

# సీఎం పర్యటనకు ఏర్పాట్లు వేగవంతం చేయాలి...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:**

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎట్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా ఏర్పాట్ల పురోగతిని శుక్రవారం పరిశీలించి, వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. యూనివర్సిటీ ప్రాంగణం మొత్తం ముఖ్యమంత్రి పర్యటనకు అనుగుణంగా తీర్చిదిద్దే పనుల్ని కలెక్టర్ విభాగాల వారీగా పరిశీలిస్తూ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆడిటోరియం, హాస్టల్ బ్లాక్, అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ లు, అంతర్గత రహదారుల మరమ్మత్తు, వంటి కీలక ప్రదేశాలను సందర్శించి, పనుల పురోగతిపై ఇంజనీరింగ్, యూనివర్సిటీ అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతీ పని వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆలస్యానికి కారణమయ్యే అంశాలు ఏవైనా ఉంటే వెంటనే నివేదించాలని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. యూనివర్సిటీ మొత్తం పరిశుభ్రత మరియు పచ్చదన సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ప్రతి విభాగాన్ని అందంగా మార్చేందుకు ఎంపీడీవోలను ప్రత్యేక విభాగాలకు కలెక్టర్ నియమించారు. గ్రౌండ్ లెవెలింగ్, మొక్కలు నాటడం, రోడ్ల పక్కన హార్టికల్చర్ పనులు, చెత్త తొలగింపు వంటి సుందరీకరణ కార్యక్రమాలు తక్షణమే పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన రోజున



యూనివర్సిటీ ఒక ఆదర్శవంతమైన విద్యాసంస్థగా కనిపించాలనే లక్ష్యంతో పనుల్ని అమలు చేయాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఏలాంటి లోపాలు లేకుండా, ప్రణాళిక బద్ధంగా పని చేయాలన్న దిశగా విద్యుత్, నీటి వసతులు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, మీడియా ఏర్పాట్లు, వసతి సదుపాయాలు వంటి అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యటన విజయవంతం కావాలంటే ప్రతి శాఖ సమిష్టిగా పనిచేయాలని, అన్ని ఏర్పాట్లు ప్రభుత్వ ప్రతిష్ఠకు తగ్గట్టుగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా పరిపాలన పూర్తిస్థాయి సమన్వయంతో పని చేసి, సకాలంలో అన్ని పనులు పూర్తి చేయాలని, ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలి అని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, మున్సిపల్ కమిషనర్ సుజాత, డిపిఓ అనూష, పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఎంపీడీవోలు కళాశాల ఉపాధ్యాయులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులతో విసి ద్వారా సమీక్ష

## - జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు

**కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:**

సింగరేణి సంస్థ సిఎండి ఎన్.బలరామ్, డైరక్టర్(పా) గౌతమ్ పోట్రు ఆదేశాల మేరకు శ్రీరాంపుర్ రీజియన్ లోని బెల్లంపల్లి, మందమర్రి, ఎస్టిపిపి , శ్రీరాంపుర్ ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ల అధికారులతో శుక్రవారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (ఐఆర్ పిఎం) ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు సమీక్షను నిర్వహించారు. ఈ సంధర్భముగా ఆమె శ్రీరాంపుర్ రీజియన్ లోని బెల్లంపల్లి, మందమర్రి, ఎస్టిపిపి , శ్రీరాంపుర్ ఏరియాల వారిగా 2023 , 2024 సంవత్సరాలలో గుర్తించబడిన దీర్ఘకాలిక గైర్హాజరైన ఉద్యోగులపై తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి మరియు గైర్హాజరు కాకుండా ఇతర కారణాల ద్వారా గుర్తించబడిన కేసులలో తీసుకున్న క్రమశిక్షణాచర్యల గురించి, కాంట్రాక్టర్లు మరియు కాంట్రాక్టు కార్మికులను ఈఎస్ఐ వెబ్ పోర్టల్ నందు నమోదు చేసే ప్రక్రియ, కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చే కార్పొరేట్ బ్యాంక్ సాలరీ ప్యాకేజీ అకౌంట్స్, 2025 సంవత్సరానికి గాను ఇవ్వవలసిన పదోన్నతుల స్థితి/ఏరియాలో ఉన్న ఇతర ఖాళీల భర్తీకి సంబంధించి, ఈపిఆర్ నందు ఉద్యోగి జీవిత భాగస్వామి యొక్క కులం/ఉపకుల వివరాలు ,ఉద్యోగి కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను నమోదు చేయటం మొదలైన అంశాలపై ఏరియాల వారీగా సంబంధిత ఏరియా పర్సనల్ డిపార్ట్మెంట్ అధిపతులతో సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఏజిఎం(పర్సనల్) లు జి.రాజేంద్ర ప్రసాద్, కే.అజయ్ కుమార్, డిజిఎం(పర్సనల్) ఎస్.వేంకటేశ్వర రావు, ఏరియాల పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు ఎస్.అనిల్ కుమార్, సిహెచ్.అశోక్, మోహన్ సింగ్, శ్రీనివాస్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు.



# జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులు

**ఆళ్లపల్లి 21 నవంబర్ ప్రభాతవార్త:**

పల్లె గ్రామాలలో కూడా విద్యార్థులు ఆటలలోను క్రీడలలోను ఆణిముత్యాలు దాగి ఉంటాయని మర్కోడు గిరిజన ఆశ్ర పాఠశాల విద్యార్థులు క్రీడలలో రాష్ట్రస్థాయికి ఎంపికయి నిరూపించారని ప్రధానోపాధ్యాయులు ముత్తయ్య వార్డెన్ రవీందర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో శుక్రవారం ఐటీడీఏ కి సంబంధించిన మర్కోడు గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ఐటిడిఏ ఆధ్వర్యంలో విద్యతోపాటు క్రీడలలోనూ



వారి ప్రతిభను వెలుకు తీసేందుకు ప్రత్యేక శ్రద్ధతో పాఠశాలలో ఉన్న తొమ్మిది మంది విద్యార్థులు వివిధ క్రీడలలోనూ విజయం సాధించి పాల్వంచలో జరిగిన జిల్లా స్థాయి క్రీడలలో కోకో వాలీబాల్ కబడ్డీ లలో మంచి ప్రతిభను సాధించి గెలుపొందారని ఈ తొమ్మిది మంది ఆదివాసి విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక ఎంపికయ్యారని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరభద్రం, లక్ష ్మయ్య,బాలకృష్ణ,సంధ్య, తదితరులు పాల్గొన్నారు

# సామినేని హంతకులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలి..

- స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటేందుకు ప్రణాళిక
- 25న కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా....
- పార్టీ విస్తృత సమావేశంలో పోన్నం వెల్లడి



**బోనకల్, ప్రభాతవార్త:** చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ సామినేని రామారావు హత్య కేసులో నిందితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25వ తేదీన ఖమ్మం జిల్లా కలెక్టరేట్ ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఎం మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం సత్తా చాటేందుకు ప్రణాళిక రూపొందించుకుంటున్నట్లుఆయన తెలిపారు స్థానిక వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల భవనంలో సిపిఎం మండల కమిటీ సభ్యుల, శాఖ కార్యదర్శుల సమావేశం జొన్నలగడ్డ సునీత అధ్యక్షతన శుక్రవారం జరిగింది.సామినేని రామారావుని అత్యంత ప్రణాళిక బద్ధంగా కాంగ్రెస్ నాయకులు హత్య చేశారన్నారు. పోలీసులను నిందితులను పట్టుకోకుండా ప్రభుత్వ అండతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ అండతోనే పోలీసులు హంతకులను పట్టుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నిందితులను పట్టుకొని తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు. లేనియెడల జిల్లా వ్యాప్తంగా సిపిఎం ఆధ్వర్యంలో ఉధృతంగా పోరాటాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. రామారావు హత్య జరిగి 22 రోజులు అవుతున్న నిందితులను పట్టుకోకపోవటంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. హంతకులను పట్టుకునే వరకు సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా దశలవారీగా పోరాటాలు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ప్రపంచంలో పేదరికం లేని దేశంగా చైనాను ఐక్యరాజ్యసమితి ప్రకటించిందని, భారతదేశంలో పేదరికం లేని రాష్ట్రంగా కేరళ నిలిచింది అన్నారు.చైనా దేశం, కేరళ రాష్ట్రం కమ్యూనిస్టుల పాలనలో ఉండటంవల్లనే ఇది సాధ్యమైందన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాలు, మన దేశంలోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చైనాను, కేరళ ను ఆదర్శంగా తీసుకొని పేదరికాన్ని పారదోలాలని సూచించారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం విజయం సాధించేందుకు ప్రణాళిక రూపొందించుకుంటున్నట్లు తెలిపారు. మధిర నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఎం తన సత్తా చాటుకుంటుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను గుర్తించి ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాటాల నిర్వహించాలని సిపిఎం శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుందన్నారు. ప్రజలను సమీకరించి ఆ దిశగా పోరాటాల నిర్వహించాలన్నారు. సామినేని రామారావు హంతకులను ప్రభుత్వ అండతోటే పోలీసులు పట్టుకోవడం లేదని ఆరోపించారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వం, పోలీస్ సిబ్బంది బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈనెల 25న జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాలు మధిర నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున సిపిఎం నాయకులు కార్యకర్తలు శ్రేణులు, సానుభూతిపరులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. పోలీసులు హంతకులను పట్టుకోకపోతే దశలవారీగా జిల్లా వ్యాప్తంగా పోరాటాల నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, జిల్లా సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు బంధం శ్రీనివాసరావు, గుగులోతు నరేష్, చిట్టిమోదు నాగేశ్వరరావు, కొమ్మినేని నాగేశ్వరరావు, తెల్లాకుల శ్రీనివాసరావు, నిమ్మల రామారావు, కూచిపూడి మురళి కృష్ణ, సత్తు వీరబాబు, శాఖ కార్యదర్శులు ఉప్పర శ్రీను, బోయినపల్లి పున్నయ్య, బండి శ్రీనివాసరావు, కొంగర భూషయ్య, మంద వీరభద్రం, కోట నాగరాజు, చింతలచెరువు రమేష్, గుద్దూరు వెంకట నరసయ్య, కోట కాటయ్య, మచ్చ గురవయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎస్సీ కాలనీల అభివృద్ధికి రూ.40.98 కోట్లు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం

మధిర నవంబర్ 21 ప్రభాతవార్త :



మధిర నియోజకవర్గ పరిధిలోని ఎస్సీ కాలనీల అభివృద్ధికి 40.98 కోట్లు మంజూరయ్యాయి. మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషితో ప్రత్యేకించి నియోజకవర్గం పరిధిలోని మధిర ఎర్రుపాలెం బోనకల్లు చింతకాని ముదిగొండ మండలాల కు చెందిన దళిత కాలనీలలో సిసి రోడ్ల నిర్మాణాలు మౌలిక వసతుల కల్పన ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రతిపాదించిన పనులకు సంబంధించి గతంలో రూ.20 కోట్లు మంజూరు చేశారు. ప్రస్తుతం మరో నలభై కోట్లు మంజూరు చేయడం పట్ల నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

- సన్నాలకు బోనస్‌తో పాటు మద్దతు ధర

మధిర నవంబర్ 21 ప్రభాతవార్త :



రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను మద్దతు ధరలతో పాటు బోనస్ చెల్లించి కొనుగోలు చేస్తామని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు తెలిపారు. మధిర పిఏసిఎస్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ అధ్యక్షులు బిక్కి కృష్ణ ప్రసాద్,తసిల్దార్ ఆర్ రాంబాబు తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు..రైతులకు న్యాయమైన మద్దతు ధర,సమాయానికి కొనుగోలు,పారదర్శక వ్యవస్థ అందించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని పేర్కొన్నారు..ఏ గ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధర కల్పిస్తుందని,సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తుందని చెప్పారు..రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఏవో కనకం సాయి దీక్షి త్, ఏఈఓ అమృత, సొసైటీ సీఈఓ దావ శ్రీనివాసరావు,ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్తా, ఏఎంసీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్, షేక్ షన్ను,వేల్పుల చెంచయ్య, ఆత్మ డైరెక్టర్ గోపాల్ రావు,నాయకులు కర్నాటి రామారావు, పత్తేపురపు సంగయ్య,తదితరులు పాల్గొన్నారు..

## ముదిగొండ పోలీస్‌స్టేషన్‌లో అదనపు ఎస్సైగా అశోక్ బాధ్యతలు స్వీకరణ

ముదిగొండ, ప్రభాతవార్త:




ముదిగొండ పోలీస్ స్టేషన్‌లో అదనపు ఎస్సైగా టి. అశోక్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మర్యాదపూర్వకంగా సీఐ మురళిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మహబూబాబాద్ జిల్లాలో కర్తవ్యపరంగా సేవలందించిన ఎస్సై అశోక్ ఖమ్మం జిల్లాకు బదిలీపై వచ్చి ముదిగొండలో అదనపు బాధ్యతలు చేపట్టారు. ప్రజా భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో పూర్తిస్థాయిలో కృషి చేస్తానని అశోక్ తెలిపారు. అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## అపూర్వ ప్రతిభను కనపర్చిన మహాత్మా జ్యోతిబా పూలే విద్యార్థుల




**బోనకల్, ప్రభాతవార్త:** విద్యాలయరావినూతల ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాల బోనకల్ విద్యార్థులు ప్రత్యేక ప్రతిభను కనబరచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు ఈసందర్భంగా విద్యార్థులకు మండల విద్యాశాఖ అధికారి దామల పుల్లయ్య ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి. ఏటీపీ నరేష్ అభినందనలు తెలిపారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే బాయ్స్ రెసిడెన్సియల్‌ను తనిఖీ చేసిన ఎంఆర్ఓ

**బోనకల్, ప్రభాతవార్త:** వీక్లీ విజిట్ లో భాగముగా విజిట్ చేయడం జరిగినది.స్కూల్ పరిసరాలు పారిశుభ్రం గా ఉండాలని, మెనూ ప్రకారమే భోజనం అందించాలని, విద్యార్థులకు క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించేందుకు స్పెషల్ యాక్షన్ ప్లాన్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈసారి రిజల్ట్స్ గత సమత్సరం లాగా 100 రావాలని ఉపాధ్యాయులు. ప్రిన్సిపాల్ తెలిపారు.





## విద్యాభివృద్ధికి పోటీ పరీక్షలు ఎంతో దోహదపడతాయి...

- చెకుముకు టాలెంట్ టెస్ట్‌లో శ్రీ గ్లోబల్ విద్యార్థులకు ప్రథమ బహుమతి...

చింతకాని ప్రభాతవార్త నవంబర్ 21 :

విద్యాభివృద్ధికి పోటీ పరీక్షలు ఎంతో దోహద పడతాయని మండల విద్యాశాఖ అధికారి రామారావు తెలిపారు మండల కేంద్రమైన చింతకానిలో ప్రభుత్వ ,ప్రవేట్ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులకు జాన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి టాలెంట్ టెస్ట్ ను శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎంఈఓ రామారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించేందుకు ఇలాంటి పోటీ పరీక్షలకు ప్రోత్సహిస్తే మరింత మేధాశక్తి పెరుగుతుందన్నారు జన విజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించటం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు విద్యార్థుల్లో ప్రతిభ వికాసాన్ని పెంపొందించేందుకు వివిధ రకాల పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు శ్రీ గ్లోబల్ హై స్కూల్ కి చెందిన విద్యార్థులు గార్లపాటి సుశాంత్ ,పగడాల కోటి నేహాల్ ,భీమపంగి అభిషేక్ లు తమ ప్రతిభను ప్రదర్శించి మండల స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు మొదటి , ద్వితీయ ,తృతీయ స్థానం దక్కించుకున్న విద్యార్థిని విద్యార్థులకు షీల్డ్ ప్రశంస పత్రాలు అందజేశారు ఈ సందర్భంలో అత్యంత ప్రతిభను ఘనపరిచిన శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యార్థులను పలువురు మేధావులు, విద్యావేత్తలు శ్రీ గ్లోబల్ హై స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయులు ప్రశంసల జల్లు కురిపించారు

## కలెక్టర్‌ను సత్కరించిన జిల్లా న్యాయవాదులు

కొత్తగూడెం లీగల్, నవంబర్ 21 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జాతీయ స్థాయి అవార్డుకు ఎంపికై జిల్లాకు అరుదైన గౌరవాన్ని తీసుకొచ్చారు. జిల్లాలో ఖీ జల శక్తి జన్ భాగి దారి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు గాను ఆయన ఈ ప్రతిష్టాత్మక అవార్డును సొంతం చేసుకున్నారు. ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదగా ఈ అవార్డు ఢిల్లీలో గౌరవార్ధంగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ చేతుల మీదుగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఈ అవార్డును అందుకున్నారు. అవార్డు విభాగం. సౌత్ జోన్ నగదు బహుమతి. రూ .25 లక్షలు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి ఈ అవార్డుకు ఆరు జిల్లాలను ఎంపిక చేయగా, వాటిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చోటు దక్కించుకోవడం విశేషం. జల సంరక్షణలో ప్రజల భాగ్యస్వామ్యాన్ని పెంచే దిశగా కలెక్టర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ జాతీయ పురస్కారం దక్కింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లెందు,



సత్తుపల్లి , మణుగూరు న్యాయవాదులు అందరూ కలిసి కలెక్టర్ ను గౌరవార్ధంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జనపరెడ్డి గోపికృష్ణ, సీనియర్ న్యాయవాదులు గణేష్ బాబు, రేపక వెంకటరత్నం, రమేష్ కుమార్ మక్కడ్, పలీవేల సాంబశివరావు, జియా ఉల్ హుసేన్, ఎర్రపాటి కృష్ణ, నంబూరి రామకృష్ణ, షామీర్ శరత్ ,రవి తేజ మహిళా న్యాయవాదులు జి.శాంత, అన్నపూర్ణ, ఆర్తి మక్కడ్ తదితరులు పాల్గొన్నారు.





చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్

- ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి
- లో వోల్టేజ్ సమస్య లేకుండా 5ఎంవిఎ బూస్టర్లు ఏర్పాటు
- కొత్త సబ్ స్టేషన్లకు స్థల సేకరణ

కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:





లో వోల్టేజ్ సమస్య లేకుండా గుండాల, ఆళ్లపల్లి సబ్ స్టేషన్లలో 5 ఎంవిఎ బూస్టర్లు ఏర్పాటు చేశామని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి స్పష్టం చేశారు. వీటి ఏర్పాటు తో ఎటువంటి లో వోల్టేజ్ సమస్య ఉండదని వివరించారు. వినియోగదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గుండాల, ఆళ్లపల్లి మండలాలలో వివిధ గ్రామాలలో (లింగ గూడెం, సాయన్ పల్లి, గుండాల, ముత్తాపురం, మామకన్ను) పర్యటించిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ,కొత్త వ్యవసాయ సర్వీసుల మంజూరుకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు . వీలైనంత త్వరగా మంజూరుకు అన్ని చర్యలు తీసుకుంటామని చెప్పారు. గృహ సర్వీసులకు " జుగా" లో పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఎక్కడ అంతరాయం లేకుండా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం సాయన్ పల్లి గ్రామంలో పర్యటిస్తూ కొత్త సబ్ స్టేషన్ కు స్థల సేకరణ చేయాలనీ సంబంధిత ఆధికారులను ఆదేశించారు. ముత్తపురంలో కూడా కొత్త సబ్ స్టేషన్ కు స్థల సేకరణ చేస్తే సబ్ స్టేషన్ పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మామకన్ను సబ్ స్టేషన్లో సిబ్బంది తో మాట్లాడుతూ... వారి సమస్యలను తెలుసుకొని అవసరమైన సదుపాయాలు అన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు . కావాల్సిన మెటీరియల్ అందుబాటులో ఉందని సిబ్బంది సీఎండీకి తెలియజేసారు . విధి నిర్వహణలో నిబ్బద్ధత్తో పని చేసి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలని చెప్పారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఎస్ఈ జి.మహేందర్, డీఈలు అనిల్ కుమార్, జి.రంగ స్వామి, ఎన్.కృష్ణ, కె.జీవన్ కుమార్, బి.వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలు ఉంటే నేరుగా తెలియజేయండి...

- నేడు సింగరేణిలో డయల్ యువర్ సిఎండి కార్యక్రమం

కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:



రక్షణ, ఉత్పత్తి, ఉత్పాదకత వైద్య సదుపాయాలకు సంబంధించిన తమ అభిప్రాయాలు, సూచనలను నేరుగా ఉద్యోగుల నుండి తీసుకోవాలనే ఉద్దేశం తో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ తో సింగరేణి భవన్ నుండి శనివారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డయల్ యువర్ సిఎండి కార్యక్రమం నిర్వహించబడునని జిఎం (పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు తమ విలువైన సలహాలను, ఫిర్యాదులను ఫోన్ ద్వారా 04023311338 నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయగలరు.

## సీనియర్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు మృతికి సంతాపం...

రుద్రంపూర్, నవంబర్ 21 ప్రభాతవార్త:

రామవరం సిఆర్పి క్యాంప్ నందు నివాసం ఉంటున్న సీనియర్ మహిళ కాంగ్రెస్ నాయకురాలు వాలి మరణించారని తెలియడంతో సిఆర్పి క్యాంప్ లోగల వారి ఇంటికి వెళ్లి ఐఎన్టీయుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, ఐఎన్టియుసి నాయకులు, కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఆమె చేసిన సేవల గురించి రజాక్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా పనిచేసే నాయకురాల్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో నే ఉంటూ మంచి నాయకురాలిగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ ఏ చిన్న పనైనా పూర్తయ్య దాకా వదిలిపెట్టేది కాదు, కాంగ్రెస్ పార్టీ మంచి నాయకురాలుని కోల్పోవడం చాలా బాధగా ఉందని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయ డం జరిగింది. పెనగడప



కాంగ్రెస్ నాయకుడు గోరె బాబు, దిల్దర్ ఖాన్ ల తల్లి చనిపోయిన వార్త తెలుసుకొని పెనుగడప లోని వారి ఇంటికి వెళ్లి ఘన నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి...

- ప్రభుత్వ మద్దతుతో పాటు అదనంగా 500 బోనస్
- సొసైటీ ఛైర్మన్ మండే వీర హన్మంతరావు...

కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:



జిల్లాలోని సుజాత నగర్ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ ఛైర్మన్ మండే వీరహనుమంతరావు సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ దాన్యం ఆరబోసుకున్న రైతులతో మాట్లాడుతూ... ఈ సుజాతనగర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని , సుజాతనగర్ పరిదిలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని తద్వారా రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ 2389తో పాటు అదనంగా ప్రతి క్వింటాకు రూ.500 బోనస్ను పొందగలరని ,రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని, ఏఈఓ దగ్గర టోకెన్ తీసుకొని ఈ కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకురావాలని, ఈ సుజాతనగర్ దాన్యం కొనుగోలు కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకుని పది రోజుల నుంచి సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు.

## వృత్తి శిక్షణా తరగతులను పరిశీలించిన డిజిఎం

కొత్తగూడెం, నవంబర్ 21 ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ సింగరేణి సేవా సమితి ద్వారా సింగరేణి గృహిణులతోపాటు పరిసర ప్రాంత మహిళలకు వృత్తి శిక్షణ తరగతుల ద్వారా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశం తో 202526 ఆర్థిక సంవత్సరం లో నిర్వహిస్తున్న సింగరేణి సేవా సమితి కార్పొరేట్ ఏరియా బాబుక్యాంప్, ఎన్.కే.నగర్ ఏరియా సేవాసెంటర్ లో నిర్వహిస్తున్న ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావు శుక్రవారం పరిశీలించారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ... సింగరేణి సంస్థ ఇస్తున్న శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని, ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులకు క్రమం తప్పకుండా హాజరవుతూ శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ కేసా నారాయణ రావుతో పాటు కమ్యూనికేషన్ ఆఫీసర్ ఎన్.సుజ్ఞాన్, సేవా కొఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవా సెక్రటరీ బి.మాధవీ స్వర్ణలత, శిక్షకులు స్వాతి, పద్మావతి, మహిళలు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత...

పాల్వంచ టౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త:

33/11 కేవీ యానం బైలు సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ కార్యక్రమాల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. యానం బైలు సబ్ స్టేషన్ పరిధిలోగల కిన్నెరసాని, రెడ్డిగూడెం, కోడిపుంజుల వాగు,పూసల తండా, ఉల్వనూరు, చిన్న గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని, ఉదయం.10 నుండి మధ్యాహ్నం,1 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని చెప్పారు.

# పద్మశ్రీ వనజీవి రామయ్య జీవిత చరిత్రపై సినిమా నిర్మాణం





**ఖమ్మం కల్చరల్ నవంబర్ 21 ప్రభాతవార్త:**

ఖమ్మం నగరం ఇల్లెందు రోడ్ బల్లేపల్లి గణేష్ టౌన్షిప్ వద్ద పద్మశ్రీ వనజీవి రామయ్య సినిమా షూటింగ్ ప్రారంభోత్సవం లో ఖమ్మం మేయర్ పూనుకోలు నీరజ కెమెరా ఆన్ చేశారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య సినిమాలో ప్రధాన పాత్రధారులు సీనియర్ సినీ నటులు బ్రహ్మాజీతో దొడ్డి కొమురయ్య సినిమా దర్శకులు మహాలంక సేనాపతి ఆత్మీయ కలయిక, ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య సినిమా సహనిర్మాత సినిమా నిర్మాణ కమిటీ ఖమ్మం జిల్లా చైర్మన్ షేక్ అబ్దుల్ రహిమాన్, వనజీవి రామయ్య సినిమా మ్యూజిక్ డైరెక్టర్ బల్లెపల్లి మోహన్, దొడ్డి కొమురయ్య సినిమా సహనిర్మాత సినిమా నిర్మాణ కమిటీ మహబూబాబాద్ జిల్లా వైస్ చైర్మన్ రావుల శ్రీనివాస్, చిత్ర సహనిర్మాత సినిమా నిర్మాణ కమిటీ సత్తుపల్లి నియోజకవర్గ కన్వీనర్ ఎక్కిరాల శ్రీనివాస్, సీనియర్ నటులు అన్నపూర్ణ, దొడ్డి కొమురయ్య సినిమా నిర్మాణ కమిటీ ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొమ్ము రమేష్ తదితరులు పాల్గొన్నారు

# సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి...

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే గ్రామాలలో ఇందిరమ్మ చీరల పంపిణీ పూర్తి

- రఘునాథపాలెం మండలం వివిపాలెంలో 33-11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం అర్బన్ నవంబర్ 21(ప్రభాతవార్త):**



సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు., శుక్రవారం రఘునాధపాలెం మండల వి. వెంకటాయపాలెంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం కు అనుసంధానంగా చేపట్టిన 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ.. మంచుకొండ ఎత్తి పోతల పథకంలో ఉన్న పెద్ద మోటర్లకు సరిపడా విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రత్యేకంగా 33/11 కేవి సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఎండాకాలం వచ్చేలోపు చెరువులో నీళ్ళు ఉండేలా చూడాలని, సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తయ్యేలా యుద్ధ ప్రాతిపదికన పనులు జరగాలని అన్నారు. పైపులైన్ ద్వారా బుగ్గ వాగు నుంచి కామేపల్లి, రఘునాథ పాలెం మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షి ంచాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు.ప్రజలందరూ చర్చించుకుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..సుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/ 11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టాలపై తహసిల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# సామూహిక మహా కుంకుమార్చన

- 3000 మంది మహిళలచే గౌరీ పాడ్యమి కుంకుమ పూజలు

**ఖమ్మం కల్చరల్ నవంబర్ 21 ప్రభాతవార్త:**



శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శుక్రవారం గౌరీ పాడ్యమి సందర్భంగా మహా కుంకుమార్చన నిర్వహించడం జరిగింది.అనంతరం మహా అన్నదానం చేశారుకార్తీక మాస ముగింపు గౌరీ పాడ్యమి పురస్కరించుకొని సుమారు 20వేల మందికి మహా అన్నదానం నిర్వహిం చారుశివ కేశవులకు అత్యంత ప్రీతికరమైన కార్తీక మాస ముగింపు సందర్భంగా శ్రీ భ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయకులు ఏ బ్లాక్ అధ్యక్షులు ఖమ్మం పట్టణ ఎర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు కన్నం వైష్ణవి, ఎల్లంపల్లి వెంకట్రావు, వాసంశెట్టి నరసింహారావు మహా అన్నదానాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా బాలగంగాధర్ తిలక్ మాట్లాడుతూ ప్రాచీనమైన స్వయంభు దేవస్థానమైన గుంటు మల్లేశ్వర స్వామి కార్తీక మాసం లో అనేక విశేష పూజలు అందుకుని చివరి రోజున మహా అన్నదానం ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహణాధికారి చుండూరు రామకోటేశ్వరరావు , భక్త బృందం చైర్మన్ మాడిశెట్టి మదన్మోహన్, ఆలయ అర్చకులు దాములూరి కృష్ణ శర్మ, వీరభద్ర శర్మ, ఎగ్నిక బ్రహ్మ చిట్టా ఆంజనేయ శర్మ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బో జెడ్ల సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు బాణాల లక్ష్మణ్ తొగర భాస్కర్, లింగ స్వామి మధు, భక్త బృందం సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# టాలెంట్ టెస్ట్‌లో త్రివేణి విద్యార్థులకు ప్రథమ స్థానం

**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 21, ప్రభాతవార్త:**



ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. పదో తరగతి చెందిన రిషిత, తొమ్మిదవ తరగతికి చెందిన సాయి దీక్షి త్ , ఎనిమిదో తరగతికి చెందివిజయ సహస్ర లు చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ప్రథమ బహుమతిని పొంది జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ కి ఎంపికయ్యారు. శాంతి నగర్ స్కూల్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జన విజ్ఞాన వేదికకు చెందిన కార్యకర్తలు విద్యార్థులకు బహుమతులు అందించారు. ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ లు అభినందించి భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకోవాలని ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చెయండి

- టియుసిఐ జిల్లా కార్యదర్శి జి.రామయ్య

**ఖమ్మం అర్బన్, నవంబర్ 21(ప్రభాతవార్త):**

నవంబర్ 26న ఎస్.కె ఏం ఆధ్వర్యంలో జరుగు ప్రదర్శనను ధర్నాను జయప్రదం చేయమని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య కోరారు.శుక్రవారం స్థానిక పార్టీ కార్యక్రమంలో మాట్లాడుతు.. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్తంగా ఎస్కే ఏం ఆధ్వర్యంలో జరుగు ప్రదర్శన ధర్నాలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని టి యు సి ఐ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామయ్య పిలుపునిచ్చారు ఈరోజు శుక్రవారం నాడు స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో కార్మికుల జనరల్ బాడీ నిర్వహించడం జరిగింది. ఈ జనరల్ బాడీ లో జి రామయ్య గారు పాల్గొని మాట్లాడుతూ నవంబర్ 26 2020లో రైతులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నల్ల చట్టాలను రద్దు చేయాలని గిట్టుబాటు ధర కల్పించాలని నాలుగు లేబర్ కోడిని రద్దుచేసి కార్మికులకు అండగా ఉండాలని చారిత్రాత్మకంగా చేసిన పోరాటం నవంబర్ 26 నాటికి ఐదు సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఎస్కేఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగే కార్మిక కర్షేక రైతాంగ ర్యాలీలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునివ్వడం జరిగింది కేంద్ర ప్రభుత్వం




అనుసరిస్తున్న రైతంగా కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయవలసినది అని వారన్నారు ఈ సమావేశంలో టియుసిఐ నగర అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి లక్ష్మీనారాయణ కే శ్రీనివాసు నాయకులు బొమ్మకంటి రమేష్ జలగం రాంబాబు లచ్చయ్య తిరపయ్య దాసు సైదులు ఉపేందర్ పాక లింగయ్య రామరాజు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చర్యలు తీసుకోవాలి

**- మణుగూరు ఏరియా టిబిజికెఎస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 లక్కీ క్రషర్ నుంచి బొగ్గు లోడింగ్ కోసం రాకపోకలు చేపట్టే లారీలు రహదారి భద్రత నిబంధనలు పాటించేలా సంబంధిత సింగరేణి అధికారులు చర్యలు తీసుకోవాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వేంకటేశ్వర్లు కోరారు. ఆయన శుక్రవారం విలేకరుల తో మాట్లాడారు. క్రషర్ దగ్గరకు బొగ్గు లోడింగ్ కోసం వచ్చే లారీలు వేగ నియంత్రణ పాటించకుండా అతి వేగంతో వాహనాలు నడుపుతున్నారని రహదారి వెంబడి రాకపోకలు సాగించే కార్మికులు భయాందోళనకు గురి అవుతున్నారని తెలిపారు. సింగరేణి కార్మికులు విధులకు హాజరయ్యే సమయాల్లో బొగ్గు లారీలు రాకపోకలు సాగించడం కార్మికులకు ఇబ్బందిగా మారిందని సెకండ్, నైట్ షిఫ్ట్‌లలో ఈ ప్రభావం ఎక్కువగా కనబడుతుందన్నారు. తె ప్రకాశం ఖని ఓపెన్ కాస్ట్ 2 నుంచి ప్రధాన చెక్ పోస్ట్ మధ్యలో అవసరానికి తగిన స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్ల లారీల వేగ నియంత్రణ కు అడ్డు లేకుండా పోయిందన్నారు. కొన్ని లారీలు టర్భాలు కట్టకుండానే బొగ్గు సరఫరా కొనసాగిస్తున్నారని దాని వల్ల రహదారి వెంబడి బొగ్గు పెల్లలు పడి కార్మికులు విధుల రాకపోకలకు ఆటంకంగా మారుతుందని వాటి వల్ల గతంలో ప్రమాదాలు జరిగిన దాఖలాలు కూడా ఉన్నాయని ఫిట్ నెస్ లేని లారీలు లోడింగ్ కోసం వచ్చి రహదారి వెంబడి ఎక్కడ పడితే అక్కడ ఆగిపోతున్నాయని రహదారి వెంబడి ఆగిన లారీలు రోడ్డు నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వదిలి వెళ్లిపోతున్నారని దానివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో రహదారి వెంబడి బొగ్గు లారీ నిలిచిపోతే



హెచ్చరిక లైట్లు, సరైనా రిఫ్లెక్టేడ్ స్టిక్కర్ లతో కూడిన బోర్డ్ లు లారీ ముందు, వెనుక వరుసలో ఉంచవలసిన లారీ డ్రైవర్లు కనీస నిబంధనలు పాటించకుండా చెట్టు కొమ్మలు విరిచి అడ్డుపడుతున్నారని దానివల్ల రాత్రి సమయాల్లో విధులకు రాకపోకలు సాగించే కార్మికులకు రహదారి వెంబడి నిలిపి ఉన్న లారీ కనపకడక ప్రమాదాల బారిన పడుతున్నారని గతంలో ప్రమాదాలు జరిగిన దాఖలాలు అనేకం ఉన్నప్పటికీ పద్ధతి మార్చుకోవడం లేదన్నారు. గడిచిన మాసాలలో మణుగూరు మండలం లోని విజయనగరం గ్రామం వద్ద ప్రధాన రహదారి వెంబడి నిలిచిన బొగ్గు లారీ ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఉండడం వల్ల సెకండ్ షిఫ్ట్ విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డును లారీ వెనుక భాగం కు బలంగా ఢీకొని కొని చనిపోయాడని ఓసి 4 ట్రయాంగిల్ ప్యాచ్ దగ్గర కూడా గడచిన మాసాల్లో సింగరేణి కార్మికుడు నిలుపుదల చేసిన లారీ వెనుక భాగం ఢీకొని విపరీతమైన గాయాల పాలైన సందర్భాలు కూడా లేకపోలేదని ఇకనైనా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి లారీల యజమానులు, డ్రైవర్‌లకు రోడ్డు భద్రత అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారి నుంచి కార్మికులను రక్షించాలని ఆయన కోరారు.




# పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఏ పిఓ రాహుల్

**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 21:**



గిరిజన చిన్నారుల విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని ఐటిడిఏ పి ఓ రాహుల్ అన్నారు. శుక్రవారం మండలంలో పర్యటించిన అయన దుగ్నేపల్లి గిరిజన సంక్షేమ శాఖ జిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి, ఉపాధ్యాయుడి పాత్ర నిర్వహించి పిల్లల చేత బోర్డుపై అక్షరమాల,,వారి తల్లిదండ్రుల పేర్లు ఎలా రాయాలో పిల్లల చేత రాయించి పిల్లలు అడిగిన ప్రతి పదాలను బోర్డుపై రాయడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్రత్యేక బాధ్యత తీసుకొని పిల్లలు తెలుగు,ఇంగ్లీషులో రాసే పదాలు తప్పులు లేకుండా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధిస్తున్నందుకు పిల్లల విద్యాభ్యాసం కాస్త మెరుగుపడిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిపిఎస్ పాఠశాలలో చదివే పిల్లల విద్యాభ్యాసం అనేది పునాది నుండి పటిష్టంగా ఉండేలా ఉద్దీపకం వర్క్ బుక్ ప్రవేశపెట్టడం జరిగిందని, చాలా వరకు పిల్లలు అందులోని పదాలు, కూడికలు, తీసివేతలు ఇతర వస్తువుల యొక్క పేర్లు అర్థం చేసుకొని రాయగలుగుతున్నారన్నారు, ముఖ్యంగా చదువులో వెనుక పడ్డ పిల్లలపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని, కొందరు పిల్లలు ఇంగ్లీషులోని పదాలు అక్కడక్కడ తప్పులు రాస్తున్నారని అందుకు అక్షరమాలకు సంబంధించిన అక్షరాలు పిల్లలందరూ తప్పులు లేకుండా రాసేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలన్నారు. సంబంధిత ఎస్ సి ఆర్ పి ల పర్యవేక్షణ సక్రమంగా ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ఉపాధ్యాయులు పిల్లలకు బోధిస్తున్నది లేనిది ఎప్పటికప్పుడు గమనించాలని, పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించాలని అన్నారు. అలాగే ఉద్దీపకం వర్క్ బుక్స్ 2 వర్క్ బుక్ ప్రతి జిపిఎస్ పాఠశాలకు పంపిణీ చేసినందున ఉపాధ్యాయులు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వారికి బోధించి పిల్లలందరూ చదవడం రాయడం వచ్చే విధంగా చూడాలని అన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఇంగ్లీషు గణితం కు సంబంధించిన ఉద్దీపకం వరకు బుక్స్ 2 లోని అంశాలు పిల్లల చేత రాయించాలని అన్నారు. జిపిఎస్ పాఠశాలలో చదివే ప్రతి పిల్లవానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు చాలా వరకు అర్థం చేసుకుంటున్నారని, ఉపాధ్యాయులు ఇంకా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఉద్దీపకం వర్క్ బుక్ 2 నిర్వహణపై ప్రత్యేక బాధ్యతతో పిల్లలకు తప్పనిసరిగా ప్రతి అంశం తెలిసేలా చూడాలని అయన అన్నారు. కార్యక్రమంలో ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం ముత్తయ్య మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జన గణన వివరాలు పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంటాయి

**- ఆర్టిఐ, కోర్టుల నుంచి సైతం సమాచారాన్ని పొందలేరు**

**- అధికారులకు ప్రజలు సమాచారం అందించి సహకరించాలి**

**- జన గణన డైరెక్టర్ భారతి హోలీ హేరీ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**పినపాక, ప్రభాతవార్త, నవంబర్ 21:**

జనగణన ప్రక్రియలో సవాళ్లు,సమస్యలను గుర్తించడం కోసం ప్రీ టెస్ట్ జనగణ కార్యక్రమం డిజిటల్ రూపంలో నిర్వహించడం జరుగుతుందని జనగణన డైరెక్టర్ భారతి హోలీ హేరీ అన్నారు. మండల కేంద్రంలో గల రైతు వేదికలో జనగణన ఎన్యుమరేటర్ల కు,సూపర్‌వైజర్లకు నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ హాజరయ్యారు.కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జనగణన డేటా సేకరణ కోసం ఉపయోగించే మొబైల్ యాప్,ఇతర డిజిటల్ సాధనాలను పరీక్షి ంచడం,ముందుగా సిద్ధం చేసుకున్న ప్రశ్నలు,పద్ధతులను మూల్యాంకనం చేయడం,లాజిస్టిక్స్,శిక్షణ ప్రభావం, ప్రింటింగ్ ప్రక్రియలు వంటి వాటిని అంచనా వేయడం కోసం ఈ సర్వే నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.ఎటువంటి సందేహాలున్న వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఈ సర్వే తెలంగాణ రాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక, సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం,నల్గొండ జిల్లా తిప్పర్తి మండలంలో ప్రయోగాత్మకంగా జరుగుతుందని తెలిపారు.అనంతరం జనగణన డైరెక్టర్ భారతి హోలీ హేరీ మాట్లాడుతూ ప్రీటెస్ట్ జనగణన అనేది 2027లో జరగనున్న జాతీయ జనగణనకు ముందు నిర్వహించే ఒక పరీక్ష అన్నారు.ఈ ప్రక్రియ నవంబర్ 10 నుండి 30 జరుగుతోందన్నారు.మండలంలో 7 రెవెన్యూ గ్రామాల్లో సర్వే జరుగుతోందన్నారు.44 మంది టీచర్లకు ఎన్యుమరేటర్లగా, ఏడుగురికి సూపర్‌వైజర్లుగా బాధ్యతలు అప్పగించామన్నారు.సర్వేలో కుటుంబాల వివరాలతో పాటు,ఆహార అలవాట్ల వంటి ప్రశ్నలు ఉంటాయన్నారు.డిజిటల్ పరిజ్ఞానంతో మొదటిసారిగా,డేటాను సేకరించడానికి ఎన్యుమరేటర్లు మొబైల్ యాప్‌ను ఉపయోగిస్తారని తెలిపారు.మొబైల్ యాప్ లో అనుమానాలు ఉంటే వెంటనే నివృత్తి



చేసుకోవాలని సూచించారు. ఒక్కో ఎన్యూరేటర్ కు సుమారు 150 నుంచి 200 ఇండ్లను కేటాయించామన్నారు.వారి సెల్ఫోన్లలో డిజిటల్ లేఅవుట్,హౌస్ లిస్టింగ్ అనే రెండు యాప్ లను ఇన్స్టాల్ చేశామని ప్రస్తుతం ఆయా ఇండ్లలోని కుటుంబాల వివరాలన్నీ ఈ యాప్లోనే నమోదు చేస్తున్నారని తెలిపారు.భారత రిజిస్ట్రార్ జనరల్ కార్యాలయం అధికారికంగా ఈ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు.ప్రజలు తమ గృహ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కూడా కల్పించారని తెలిపారు.ఈ ప్రీటెస్ట్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు,గ్రామాల ప్రాజెక్టుల వారీగా లే అవుట్ మ్యాప్‌లను సిద్ధం చేశామన్నారు.గృహాల సంఖ్య,కుటుంబ సభ్యులు, సౌకర్యాల వివరాలు,గృహ నిర్మాణం,విద్యుత్,నీటి వసతుల వంటి అంశాలను సేకరించి పూర్తిస్థాయిలో డిజిటల్ చేస్తున్నామని తెలిపారు.అధికారులు సేకరించిన వివరాలు పూర్తిస్థాయిలో గోప్యంగా ఉంచబడతాయని,ఆర్టిఐ తో సైతం ఈ సమాచారాన్ని సేకరించలేరు అని అన్నారు. కోర్టుకు కూడా ఈ సమాచారాన్ని అడిగే హక్కు లేదని తెలిపారు.కావుప్రజలు అధికారులకు పూర్తి సహకారం అందించాలన్నారుకనుక ప్రజలు ముఖ్యమైన ప్రక్రియలో పాల్గొని,స్వీయ సమాచారాన్ని సరిగ్గా నమోదు చేయగలరని ఆమె కోరారు.ప్రస్తుతం ఈ ప్రాంతంలో దేశంలో ఏ ప్రాంతం వారు ఉన్నా,ఇతర దేశాల వారు ఉన్నా కూడా ఈ గణనలో నమోదు చేసుకోవచ్చని తెలిపారు. ఎటువంటి అనుమానాలు లేకుండా ఇంటికి వచ్చే జనకరణ అధికారులకు ప్రజలు పూర్తి వివరాలు తెలియజేయవచ్చని కోరారు.ప్రజలు ఉన్న ఇంటి వద్ద మాత్రమే సర్వే నిర్వహిస్తామని తెలిపారు. పూర్తికానీ ఇళ్ల వద్ద సర్వే జరగదని తెలిపారు. అనంతరం ఎన్యూరేటర్ లు యాప్ లో వచ్చిన సమస్యలను కలెక్టర్, డైరెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లగా ఆ సమస్యల విధానాలను వివరించారు.కార్యక్రమంలోజాయింట్ డైరెక్టర్ సెన్సెస్ ఆపరేషన్ ఆర్ శేఖర్, డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు,సెన్సెస్ ఆఫీసర్లు సతీష్,హిమవర్ష,హరిత, వినయ్,తిరుపతి, తహసిల్దార్ గోపాల కృష్ణ, ఎంఈఓ నాగయ్య,వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అభినందనలు

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 21:**

మణుగూరు జెడ్పి కో ఏద్యూ కేషన్ స్కూల్లో శుక్రవారం జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి టాలెంట్ టెస్ట్ లో ఎక్స్ లెంట్ ఈ ఎం స్కూల్ బొంబాయి కాలనీ విద్యార్థులు సత్తా చాటినట్లు కరస్పాండెంట్ జే. ఎం ఖాన్ తెలిపారు. ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు. ఈ పోటీల్లో యేశ్విత, సంహిత, లోహిత్ ప్రథమ స్థానంలో నిలిచిన్నట్లుకార్యక్రమం లో ప్రిన్సిపాల్ భాను ఖాన్ తెలిపారు. ఈ కార్యక్రమం లో మణుగూరు ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు



జీ. నాగశ్రీ, డాక్టర్ బాలకృష్ణ, జన విజ్ఞాన వేదిక మణుగూరు మండల కోఆర్డినేటర్ మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత ప్రతిజ్ఞ

**మణుగూరు, ప్రభాతవార్త నవంబర్ 21:** మణుగూరులో బీజేపీ రాష్ట్ర జిల్లా పార్టీ ఆదేశానుసారం పట్టణ పార్టీ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు, మండల కమిటీ అధ్యక్షులు పట్టాభి బిక్షపతి అధ్యక్షతన శుక్రవారం వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మణుగూరులోని బాలికోన్నత పాఠశాల లోని పిల్లలు, టీచర్స్ సమక్షంలో వందేమాతర గేయాన్ని ఆలపించారు. అనంతరం ఐక్యత ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించిన చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భోగె చందర్ రావు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మీసాల దుర్గారావు, లింగంపల్లి రమేష్, బీర రామేష్ , కుంట భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని ప్రమాదాలపై వ్యాపారులకు అవగాహన కార్యక్రమం



**ఇల్లందు, నవంబర్ 21 ప్రభాతవార్త:**

పట్టణంలోని 17, 18వ వార్డుల పరిధిలో ఆర్యవైశ్య మహాసభ మరియు అగ్నిమాపక శాఖ సంయుక్తంగా శుక్రవారం నెహ్రూ చౌక్ (కూరగాయల మార్కెట్) సమీపంలో వ్యాపారులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఇల్లందు డీఎస్పీ ఎన్. చంద్రభాను ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డీఎస్పీ మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు ఎప్పుడెప్పుడు, ఎక్కడ సంభవిస్తాయో ఊహించడం కష్టమని, కానీ ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించవచ్చని సూచించారు. ప్రతి వ్యాపార సంస్థలో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు తప్పనిసరిగా ఉంచుకోవాలని, అవి సమయానుకూలంగా తనిఖీ చేయాలని సూచించారు. ప్రమాదం సంభవించిన వెంటనే అంబులెన్స్, ఫైర్, పోలీసు శాఖలకు సమాచారం ఇవ్వడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు.అనంతరం అగ్నిమాపక శాఖ అధికారులు ప్రత్యక్ష ప్రదర్శన (డెమో) నిర్వహించి అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాథమిక నియంత్రణ పద్ధతులపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. వివిధ రకాల అగ్నిప్రమాదాలకు తగిన పరికరాల వినియోగం, వాటి సరిసమయ వినియోగం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్లు ఎస్ఎఫ్ఓ జి. రామారావు, టి. నాగరాజు, బి. అఖిల్, ఎం. శివకుమార్, అలాగే ఆర్యవైశ్య మహాసభ నాయకులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ, తాటిపల్లి సుబ్బారావు, పల్లెర్ల చంద్రశేఖర్, నారాయణదాసు లాహోటి, చందా భద్రం, మనోహర్ తివారి, తాటిపల్లి లక్ష్మణ్ రావు, సైఫా శ్రీనివాస్, సైఫా రాజు, గందే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన కంపెనీ స్థాయి క్రీడల ముగింపు

**ఇల్లందు అర్బన్, నవంబర్ 21, ప్రభాతవార్త:**






వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్, ఇల్లందు ఏరియా వారి ఆధ్వర్యంలో స్థానిక వై.సి.ఓ.ఎ క్లబ్, 24 ఏరియా నందు కంపెనీ స్థాయి వాలీబాల్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఇల్లందు సేవ అధ్యక్షరాలు వి.రమ పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఈ పోటీలలో గెలుపొంది క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా ఓడిపోయిన క్రీడాకారులు నిరుత్సాహపడకుండా మరింత కసరత్తులు చేయాలని కోరారు. తదుపరి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. కోల్ ఇండియా లెవెల్ లో జరిగే పోటీలలో సింగరేణి కంపెనీ ఖ్యాతిని చాటాలని కోరారు. అనంతరం 6 రీజియన్ ల క్రీడాకారులందరూ ఏరియా జియం వి.కృష్ణయ్య ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) అజ్మీర తుకారాం, ఎస్టేట్ అధికారి శివ వీర కుమార్, అధికారుల సంఘం అధ్యక్షుడు ఎ.జి శివ ప్రసాద్ గుర్తింపు సంఘం నుంచి రాజారాం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే.వెంకటేశ్వర్లు, స్పోర్ట్స్ అసిస్టెంట్ సుపెర్వైజర్ జాన్ వెస్లీ, గౌరవ కార్యదర్శి సీనియర్ పర్సనల్ ఆఫీసర్ వి.అజయ్, జనరల్ సెక్రెటరి దాట్ల శ్రీకాంత్, ఆర్గనైజింగ్ మరియు కమీటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బూటకపు ఎన్కౌంటర్లను ఖండిస్తూ ఇల్లెందులో వామపక్షాల నిరసన

**ఇల్లందు అర్బన్, నవంబర్ 21, ప్రభాతవార్త:**



ఎన్కౌంటర్ల పేరుతో మావోయిస్టు పార్టీ నాయకులను, కార్యకర్తలను కేంద్ర ప్రభుత్వం కాల్చి చంపడాన్ని ఖండిస్తూ శుక్రవారం ఇల్లందు బస్టాండ్ సెంటర్లో వామపక్షాల ఆధ్వర్యంలో నల్ల జెండాలతో శుక్రవారం తెలిపారు. ఈసందర్భంగా సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు,సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఏ నబి,సిపిఐ మండల కార్యదర్శి బొప్పిశెట్టి సత్యనారాయణ, సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ అశోకన్నవర్గం జిల్లా నాయకులు బానోత్ రాంసింగ్ మాట్లాడుతూఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి ఖనిజ సంపదను కార్పొరేట్ కంపెనీలకు కట్ట పెట్టేందుకు మావోయిస్టు పార్టీ నాయకులను, సానుభూతిపరులను పెద్ద ఎత్తున బూటకపు ఎకౌంటర్లలో కాల్చి చంపుతున్నారని విమర్శించారు. మావోయిస్టు నాయకుల నిర్మూలన ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పోలీస్ బలగాలను మోహరించి మావోయిస్టులపై యుద్ధం చేస్తూ అంతం చేస్తున్నాయని లొంగుబాటు కోసం వచ్చిన నాయకులను కూడా పట్టుకొని కాల్చి చంపుతున్నారనే ప్రచారం జరుగుతుందని అదేవిధంగా పోలీసు అదుపులో మావోయిస్టు ముఖ్య నాయకులు పోలీసుల అదుపులో ఉన్నారనే ప్రచారం విస్తృతంగా జరుగుతుందని నిజంగా పోలీసుల అదుపులో మావోయిస్టులు ఉంటే వారి ప్రాణానికి హాని తలపెట్టకుండా కోర్టులో అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని బూటకపు ఎన్కౌంటర్లను నిలిపివేయాలని, ఎన్కౌంటర్లపై న్యాయ విచరణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొక్కు సారంగపాణి, మోకాళ్ళ రమేష్, ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, భూక్య తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

## - పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టులను వెంటనే కోర్టులో హాజరు పరచాలి

**గుండాల, నవంబర్ 21 ప్రభాతవార్త:**



ఈ నెల 18 ,19 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి ప్రాంతంలో జరిగిన ఎన్కౌంటర్ లో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులు హిడ్మా తో పాటు 13 మందిని పట్టుకొని కాల్చి చంపారని, విజయవాడ, ఏలూరు తదితర ప్రాంతాల్లో అనేకమందిని అరెస్టు చేశారని వారినందరిని కోర్టులో హాజరు పరచాలని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ముక్తి సత్యం, కొమరం సీతారాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్కౌంటర్లను నిరసిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ పౌరులను పాలకవర్గాలు ఆటవికంగా హత్యలు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. మోడీ అమిత్ షా ప్రభుత్వాలు 2026 మార్చి 31 నాటికి నక్సలైట్ లేని దేశంగా మారుస్తామని ప్రకటించడం హత్యలు చేయడం విచారకరమని అన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ షా ప్రభుత్వాలు దేశంలో పేదరికం, నిరుద్యోగం, అసమానతలు లేని దేశముగా ఎప్పుడూ మారుస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా ,డివిజన్, మండల నాయకులు అరేం నరేష్, పర్శక రవి, యాసారపు వెంకన్న, పెండ కట్ల పెంటన్న, ఇసం నాగేశ్వరరావు, చింత నరసన్న, పాయం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# భారత గడ్డపై సిపిఐకు 100 ఏళ్ళు

**ఇల్లందు అర్బన్, నవంబర్ 20, ప్రభాతవార్త:**

భారత కమ్యూనిస్టు శతజయంతి ఉత్సవాలలో భాగంగా నవంబర్ 15 నుండి 25 నవంబర్వరకు నిర్వహించి దలచిన ప్రచారంలో భాగంగా శుక్రవారం ఇల్లందు చేరుకున్న బస్సు ప్రచార జాతకు సిపిఐ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో నిర్వహించిన బహిరంగ సభలో సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి , రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ , సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ కే సాబీర్ పాషా ,రాష్ట కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు స్వతంత్రం కోసం అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వెట్టి చాకిరి విముక్తి కోసం బానిసత్వం నుండి భూస్వాములు రజాకర్ల నుండి ప్రజలకు విముక్తి కల్పించి పేద ప్రజలకు లక్షల ఎకరాలను పంచిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని నిరంతరం ప్రజా పోరాటాల్లో నిమగ్నమై న భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ప్రచార జాతర నిర్వహించ దలచమని, ఖమ్మంలో డిసెంబర్ 26 నా 5 లక్షల మందితో ముగింపు ఉత్సవాలలో పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు అభిమానులు మేధావులు అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో మారుతున్న రాజకీయాల నేపథ్యంలో ఐదేళ్లు అధికారంలో లేకుంటే కానరకుండా పోయే పార్టీలు ప్రజల అధికారంలో ఉన్నప్పుడు కనీసం ప్రజలు అవసరాలను కూడా తీర్చలేని పార్టీలకన్నా ఈరోజు వంట గ్యాస్ ధర పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగిన నిత్యవసరల ధరలు పెరిగిన ఎల్లప్పుడు కార్మిక వర్గానికి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. మనకు అధికారం ఉన్న లేకున్నా ఈ దేశంలో ప్రజా సమస్యలపై కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఈ భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఈరోజు అధికారం లేకుంటే రోజుకు జెండా పూటకో పార్టీ మార్చే నాయకులును మనం చూస్తున్నాం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ జెండా భుజాన వేసుకొని మళ్లీ మనకు నీతులు చెప్పడానికి ముందుకు వస్తారు, ఈరోజు ఇక్కడ స్థానిక నియోజకవర్గం నాయకులను శాసన సభ్యులు లను మేము అడుగుతున్నాం ఒకప్పుడు కార్మికులతో కళకళలాడిన ఇల్లందు ఈరోజు మూగబోయిందని ఉన్న బొగ్గు భావులు మూతపడి కార్మికులందరూ వేరే చోటుకి ట్రాన్స్ఫర్ అయిపోయారు అని మళ్లీ తిరిగి ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఈ ప్రాంతంలో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తూ అభివృద్ధి దిశగా ప్రయాణించడానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనం నేని సాంబశివరావు ప్రజావాణిని అసెంబ్లీలో వినిపించడమే కాక ప్రభుత్వంతో మాట్లాడి ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. అదేవిధంగా 21 ఫీట్ ఏరియా సింగరేణి నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, ఈ ప్రాంతాన్ని రెవెన్యూ డివిజన్ గా ప్రకటించి, కొమరారం, బోడు, సుదిమల్ల మండలాలుగా ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా సీతారామ ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతానికి నీటి వనరులు తీసుకువచ్చి ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందని వారు అన్నారు ఈ ప్రచార జాతలో, మహబూబాబాద్ పార్టీ జిల్లా కార్యదర్శి బి విజయసామిరెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాశిరెడ్డి మణికంత రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మీ ్మనారాయణ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు దేవరకొండ శంకర్,బంధం నాగయ్య,జిల్లా కౌన్సిల్ సభ్యులు బాస శ్రీనివాసరావు,బొప్పి శెట్టి సత్యనారాయణ,బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్, ఉమ్మగాని హరీష్,మాజీ కౌన్సిలర్ రవీందర్,బ్రాంచ్ సహాయ కార్యదర్శి దాసరి రాజారాం,తదితరులు పాల్గొన్నారు.



## వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి: డిప్యూటి కలెక్టర్ మురళి

**అశ్వారావుపేట రూరల్, నవంబర్ 21, ప్రభాతవార్త:**
వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలని డిప్యూటి కలెక్టర్ మురళి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ కళాశాలను డిప్యూటీ కలెక్టర్‌తో పాటు వాతావరణ అనుకూల వ్యవసాయ పద్ధతుల మీద అధ్యయనం కోసం విచ్చేసిన సోనల్, జాన్విలు



సందర్శించారు. ఈ సందర్భంగా వారు కళాశాలలోని పుట్టగొడుగుల పెంపకం, జీవ నియంత్రణ ఎరువుల పరిశోధనాలయంను సందర్శించి, కొబ్బరి, పామాయిల్ పెంచుతున్నటువంటి వివిధ అంతర పంటల గురించి తెలుసుకున్నారు. ఈ కళాశాలను సందర్శించడం వలన కొత్త రకమైన పంటల సాగు విధానాలు, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ సిస్టం మోడల్ గురించి తెలుసుకోవడంతో పాటు, విద్యార్థులు పంటలను సొంతంగా సాగు చేయడం వారిని ఎంతగానో ఆకట్టుకున్నాయి అన్నారు. అదేవిధంగా సాంకేతికంగా కూడా రైతులు ముందుకు వెళ్లాలని ఎంతో పురోగతిని సాధించాలని ఆకాంక్షి ంచారు. కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పెట్టి దానిలో పరిశోధనలు చేసి ఇంకా కొత్త కొత్త విషయాలు కనిపెట్టాలని, తద్వారా రైతాంగానికి, విద్యార్థి లోకానికి కళాశాల వల్ల ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమంత్ కుమార్, స్థానిక తహసీల్దార్ రామకృష్ణ, వ్యవసాయ సహాయ సంచాలకులు రవికుమార్, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఆయిల్‌ఫెడ్ మేనేజర్ రాధాకృష్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముష్టిబండలో రోడ్డు ప్రమాదం

### ఆర్‌టిసి బస్‌ను ఢీ కొన్న వ్యాన్

**దమ్మపేట, నవంబర్ 21, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ముష్టిబండ రహదారిపై శుక్రవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఏలూరు జిల్లా చింతలపూడి మండలం




నామవరం గ్రామానికి చెందిన భూక్యా అజయ్ తన వ్యాన్‌ను వేగంగా, నిరక్ష ్యంగా నడిపి ఆర్‌టిసి బస్‌ను ఢీ కొని విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టాడు. దీంతో బోల్తా పడిన వ్యాన్ విద్యుత్ తీగలతో పాటు కొంతమేర ఈడ్చుకుంటూ వెళ్ళడంతో ఐదు విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. ఆర్‌టిసి బస్ ముందు భాగం దెబ్బతిన్నది. సంఘటనా స్థలానికి పోలీస్‌లు చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. వ్యాన్‌లో ఉన్న అజయ్, రమేష్‌లకు గాయాలు అయ్యాయి. విద్యుత్ ఎఇ కిరణ్ ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చెకుముకి పోటీలలో ప్రతిభ

**దమ్మపేట రూరల్ ,నవంబర్ 21 ప్రభాత వార్త :**
స్థానిక దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన



మండల స్థాయి చెకుముకి పోటీలలో సెయింట్ మేరీస్ విద్యార్థులు డి.సతీష్ ,,ఎస్. సమీరా రేష్మ ,ఎస్. హర్షిద్ పాషా మండల స్థాయిలో ప్రతిభ చూపి ప్రథమ ర్యాంకు సాధించారు. విజయం సాధించిన విద్యార్థులు జిల్లాస్థాయి పరీక్షకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఫాదర్ రాజారత్నం విద్యార్థులను అభినందించారు. ఈనెల 28వ తేదీన కొత్తగూడెంలో జరగబోయే జిల్లా స్థాయి పోటీలో కూడా ఉత్తీర్ణత సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## దాడి చేసి గాయపరిచిన వ్యక్తులపై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు.!

**తిరుమలాయపాలెం, నవంబర్ 21(ప్రభాత వార్త)**
పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని ఓ వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన సంఘటన మండల పరిధిలో ముజాయితీపురం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం



తిరుమలాయపాలెం మండల పరిధిలోని ముజాయితీపురం గ్రామానికి చెందిన పుల్లూరి వంశీ (26) పుల్లూరి వీరయ్య(42) అను ఇద్దరు తండ్రి కొడుకులు కలసి పాత కక్షలను దృష్టిలో ఉంచుకొని చికెన్ షాప్ నుండి కిరాణ షాప్ కు వెళ్తున్న నన్ను పాత గొడవలను మనసులో ఉంచుకొని నాపై దాడి చేశారని శుక్రవారం పుల్లూరి మధు తెలిపారు.దాడిచేసిన ఇద్దరి వ్యక్తులపై బుదవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశానని, కనుక తక్షణమే ఫిర్యాదు పై విచారణ జరిపి నాకు న్యాయం చేయాలని మధు కోరారు.

## తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చెకుముకి టెస్ట్

తల్లాడ, నవంబర్ 21, ప్రభాతవార్త
తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. ఈ పోటీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పినపాక మొదటి స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బిల్లుపాడు ద్వితీయ స్థానం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అన్నారుగూడెం తృతీయ స్థానం సాధించాయి. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో బాల భారతి విద్యాలయం ప్రథమ స్థానంలో నిలిచింది. వీరిని తల్లాడ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ప్రసాదరావుతో పాటు ప్రధానోపాధ్యాయులు కొండ నరసింహారావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందించారు.

## 23న సత్యసాయి బాబ జన్మదిన వేడుక

### సామూహిక సత్యనారాయణ వ్రతాలు

### మహా అన్నదాన కార్యక్రమం

**దమ్మపేట, నవంబర్ 21 ప్రభాతవార్త:**
ఈనెల 23 ఆదివారం మండల కేంద్రం దమ్మపేట గాంధీబొమ్మ సెంటరులో గలసత్యసాయిబాబా భజనా మందిరంలో శ్రీశ్రీశ్రీ భగవాన్ సత్యసాయి బాబా 100వజన్మదినోత్సవాలు నిర్వహించనున్నట్లు కన్వీనర్ పసుమర్తి వీరేశ్వరరావు ఒప్రకటనలో తెలిపారు. సత్యసాయిబాబా జన్మదినోత్సవం పురస్కరించుకొని భజనామందిరంలో ఉదయం 9గంటలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామివారి సామూహికవ్రతాలు జరుగుతాయని, పూజా సామగ్రి తెచ్చుకోవాలన్నారు. అదే విధంగామద్యహ్నాం మహా అన్నదాన కార్యక్రమం, సాయంత్రం సత్సంగం, కేక్ కట్ చేయడం,జ్యోతులు వెలిగించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు పాల్గొనిస్వామివారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించాలని కోరారు.




## వంతెన ప్రక్కనే చెత్త, కోడి వ్యర్థాలు

**దమ్మపేట రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త :**
దమ్మపేట మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై వంతెన ప్రక్కన



చెత్త, కోడి వ్యర్థాలను వేస్తున్నారు. దమ్మపేట పాల్వంచ వెళ్లే ప్రధాన మార్గం కావడంతో ఎక్కువ రద్దీగా ఉంటుంది. జయలక్ష్మి ్మ థియేటర్ ,నెమలి పేటకు మధ్యలో చెరువు కాలవపై నిర్మించిన వంతెన కు ఆనుకుని వ్యర్థాలు పడవేయడంతో వాహనదారులకు ,వంతెన పైన ఆగి ప్రకృతిని ఆస్వాదించడానికి వచ్చిన వీక్షకులకు దుర్వాసన వెదజల్లుతుంది.అధికారులు స్పందించి వంతెన ప్రక్కనే చెత్త, కోడి వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## భూస్వాముల ఆక్రమణలో ఉన్న భూముల లెక్కలు తేల్చాలి

**అశ్వారావుపేట అర్బన్, నవంబర్ 21, ప్రభాతవార్త:**
అశ్వారావుపేటలో భూస్వాముల ఆక్రమణలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూముల తెక్కలు తేల్చాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. పేదల ఇళ్ళను కూల్చేయటంతో దానికి వ్యతిరేకంగా పేద ప్రజలకు న్యాయం చేయాలంటూ సిపిఐ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన నిరసన దీక్ష శుక్రవారం నాటికి 4వ రోజుకు చేరుకుంది. ఈ నిరసన దీక్షకు వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు మద్దతు




తెలియచేశాయి. వెంటనే స్పందించి నష్టపోయిన పేద ప్రజలకు ప్రత్యామ్నాయం చూపించి, వారికి తగిన న్యాయం చేయకపోతే ఈ నిరసన దీక్ష మాకు మద్దతు ఇచ్చే రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలతో కలసి ప్రజా ఉద్యమంగా మారుతుందని ప్రజలు, సిపిఐ పార్టీ శ్రేణులు హెచ్చరికలు జారీ చేస్తున్నాయి. గిరిజన సంఘం నాయకులు వాసం పోలయ్య నిరసన దీక్షలో పాల్గొని సిపిఐ చేస్తున్న నిరసన దీక్షకు మద్దతు తెలియజేశారు. పేద ప్రజల ఇళ్లను కూల్చివేయడం సరైన పద్ధతి కాదని, ఇదొక రాక్షస చర్య అని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రజాసంఘాల నాయకులు, నష్టపోయిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు, వేతనాల మంజూరుకు కృషి చేస్తా

### ఎమ్మెల్సి నెల్లికంటి సత్యంకు కార్మికుల వినతి

**తల్లాడ, నవంబర్ 21, ప్రభాతవార్త**
పెండింగ్ బిల్లులు, వేతనాల మంజూరుకు కృషి చేస్తానని ఎమ్మెల్సి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం తల్లాడలో సిపిఐ జాతలో కార్మికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. గత సంవత్సరం నుంచి పెండింగ్ బిల్లులు, వేతనాలు, కోడిగుడ్ల బిల్లులు అందక కార్మికులు ఇబ్బందులు పడుతూ అప్పుల భారంలో కుంగిపోతున్నామని చెప్పగా ఎమ్మెల్సి మాట్లాడుతూ తప్పనిసరిగా ముఖ్యమంత్రితో మాట్లాడి బిల్లులు, వేతనాలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మటూరి రామకృష్ణ, వేము రాంబాబు, దామాల దయాకర్‌రావు, వెంకటమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పలువురిని పరామర్శించిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్ట...



**సత్తుపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త :**

మండలంలో పలు గ్రామాలకు చెందిన వారు వివిధ రకాల వ్యాధులు తో హాస్పటల్ లో వైద్యం చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయాన్ని కార్యకర్తలు ద్వారా తెలుసుకొని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ శుక్రవారం ఆయా గ్రామాల్లోని వారి గృహాలకు వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. మండల పరిధిలోని మేడిశెట్టి వారి పాలెం అడ్డ రోడ్ లో మందపాటి ప్రసాద్ రెడ్డి పాములపాటి కృష్ణవేణి లాకి ఇరువురికి ఇటీవల స్టంట్ వెయ్యగా ఇరువురిని వారి నివాసాల కెళ్ళి వారినికలుసుకొని వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, కాంగ్రెస్ నాయకులు కోలిగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, తోట రాజేష్, గంగాధర్ రావు, రంగారావు, గురదలా నాగేశ్వరావు,సత్తి రెడ్డి, శ్రీనివాస్ రావు, నారాయణ రావు, ఎర్ర గట్ల శ్రీనివాస్ రావు, నల్ల తిరుపతి,వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, సీతా రెడ్డి, నర్సా రెడ్డి, శ్రీకాంత్, గౌరీ శంకర్, ప్రవీణ్, మహేష్, పలువురు పాల్గొన్నారు.



## - సత్తుపల్లి పట్టణంలో...

పట్టణంలోని వెంగళరావు కాలనీ రోడ్ లోని 13వ వార్డులో భీమిరెడ్డి కృష్ణారెడ్డి అనారోగ్యానికి గురికాగా శుక్రవారం డాక్టర్ దయానంద్ విజయకుమార్ఆయన స్వగృహానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పట్టణంలోని కల్పతరువు రోడ్ లో వెలిశాల వెంకటాచారి, స్నేహ హైస్కూల్ రోడ్లు హెల్త్ అసిస్టెంట్ నాగరాజు సతీమణి కల్పన, హనుమాన్ నగర్ వార్డ్ నెంబర్ 5 లో చంద్రగిరి కృష్ణమాచారి ,హనుమాన్ నగర్ రోడ్డు ఐదు లో నరుకుల కస్తూరి లను కలుసుకొని వారిని పరామర్శించి వారి ఆరోగ్య విషయాలు గురించి డాక్టర్ దయానంద అడిగి తెలుసుకున్నారు. వెంగళరావు కాలనీ రోడ్డు లో షేక్ హుస్సేన్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేసిన డాక్టర్ దయానంద్. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాది చెన్నారావు, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, కంటే నాగలక్ష్మి ్ర అప్పారావు, గఫార్, కమల్ పాషా, భాస్కర్, మానుకోట ప్రసాద్ జమలయ్య రాంబాబు తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి జిఎంను కలిసిన ఏఐటీయూసీ నాయకులు...

**సత్తుపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త:**



సింగరేణి సత్తుపల్లి ఏరియా పరిధిలోని ఓసిల్లో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ నాయకులు సత్తుపల్లి సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ నుశుక్రవారం కలిసి వివరించడం జరిగింది. స్థానిక జలగం వెంగళరావు ఓపెన్ కాస్ట్ నందు ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ ఆఫీస్ బేరర్స్ సమావేశం శుక్రవారం జరిగింది. సమావేశం అనంతరం సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ ని సత్తుపల్లి బ్రాంచి సెక్రెటరీ సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో కలిసివారికి జె.వి.ఆర్ ఓసియందు, కిష్టారం ఓసి అందు, కాలనీలో ఉన్న, సమంత లో ఉన్న స్థానిక సమస్యల పైన వివరించడం జరిగింది. జిఎం శ్రీనివాస్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ దారా భీమయ్య , బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ సూర్య ప్రకాష్ , బ్రాంచి ఆర్గనైజింగ్ సెక్రటరీ భరణి, బ్రాంచి ట్రెజరర్ దమ్మాలపాటి నరసింహారావు , జేవిఆర్ఓసి ఫిట్ సెక్రటరీ నరసింహారావు, బ్రాంచి ఆఫీస్ బేరర్ భి సుధాకర్ లు కలవడం జరిగింది.

# కల్లూరు ఏసిపి రఘు బదిలీ...

## - కొత్త ఏసీపీగా రానున్న వసుంధర యాదవ్ ఐపిఎస్

**సత్తుపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త :**

కల్లూరు ఏసీపి గావిధులు నిర్వహిస్తున్న అనిశెట్టి రఘు బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో కల్లూరు ఏసీపీగా వ సుందర యాదవ్ ఐపిఎస్ ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో నూతనంగా ఎంపికైన 32 మంది ఐపీఎస్ లకు వారి శిక్షణ పూర్తి అవటంతో తెలంగాణ ప్రభుత్వం శుక్రవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లోని ఈ ఐపీఎస్ లను నియమిస్తూ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీనిలో భాగంగా కల్లూరు ఏసీపీగా తొలి మహిళ ఐపీఎస్ గా వసుంధర యాదవ్ రానున్నారు. కల్లూరు సబ్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న అజయ్ యాదవ్ ఐఏఎస్ సతీమణి వసుంధర యాదవ్ త్వరలో ఏసీపీగా విధుల్లో జాయిన్



కల్లూరు ఏసిపి రఘు బదిలీ



కల్లూరు ఏసీపీగా రానున్న వసుంధర యాదవ్

కానున్నారు. ఇప్పటివరకు ఏసీపిగా విధులు నిర్వహించిన అనిశెట్టి రఘు సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను కంట్రోల్ చేయడంతో పాటు గంజాయి, పేకాట ,కోడి పందాలు, లాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను నిరోధించడంలో ఆయన ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

# నియోజకవర్గంలో బస్టాండ్ల అభివృద్ధికి నిధులు ఇవ్వండి..

## - మంత్రులను కలిసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త:** సత్తుపల్లి నియోజకవర్గంలో పలు ఆర్టీసీ బస్టాండ్ లను అభివృద్ధి చేయాలని వాటికి కావలసిన నిధులు



మంజూరు చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కలిసి విన్నవించారు. హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో శుక్రవారం పలువురు మంత్రులను కలిసి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాల్సిందిగా ఎమ్మెల్యే వారికివిజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గంలోని మూడు మండలాల్లో ఉన్నటువంటి బస్టాండ్ల అభివృద్ధి చేయాలని వాటికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని 1 కోటు 90 లక్షల రూపాయల పనులకి మంత్రివద్ద ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ప్రతిపాదన పెట్టడం జరిగింది. సానుకూలంగా స్పందించిన మంత్రి సాంక్షన్ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందినీ ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగేతెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని కలుసుకొని రైతుల సమస్యల పైనపత్తి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన వివరాలపై మంత్రితో చర్చించడం జరిగింది. అనంతరంమంత్రి వాకిటి శ్రీహరి నీ కలుసుకొని సత్తుపల్లి నియోజకవర్గం లోని ఉన్నటువంటి యుపిఎస్ పాఠశాలలో, మండల పరిషత్ పాఠశాలకు క్రీడాలకి కావలిసిన ఎక్విప్మెంట్ సుమారు కోటి 20 లక్షలు రూపాయలు విలువ చేసే ఎస్టిమేషన్ ప్రతిపాదన లను ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానందు పెట్టడం జరిగింది. సానుకూల స్పందించిన మంత్రి శ్రీహరి సాంక్షన్ చేస్తాను అని హామీ ఇవ్వటం జరిగిందని ఎమ్మెల్యే వివరించారు.

# కల్లూరులో మండల స్థాయి చెకుముఖి సంబరాలు

**కల్లూరు, నవంబర్ 21, ప్రభాతవార్త:**

తెలంగాణ ప్రతి సంవత్సరం నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ జన్మదినమైన నవంబర్ 7వ తారీఖున మొదలుపెట్టి డిసెంబర్ రెండో వారం వరకు వివిధ స్థాయిల్లో చెకుముఖి సంబరాలను నిర్వహిస్తుంది. దీనిలో భాగంగానే నవంబర్ ఏడో తారీఖున పాఠశాల స్థాయిలో ఖమ్మం జిల్లాలోని సుమారు 400 ప్రభుత్వ, ప్రైవేటు, రెసిడెన్షియల్, మోడల్ ఉన్నత పాఠశాలల్లో 40,000 మంది విద్యార్థులకు నిర్వహించింది. శుక్రవారం జిల్లాలోని 20 మండలాలు, ఖమ్మం సిటీలోని మూడు జోన్లు మొత్తం 24 చోట్ల మండల స్థాయి సంబరాలు నిర్వహించింది. కల్లూరు మండలంలో పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు లో మండల స్థాయి సంబరాలు నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులు గా ప్రధానోపాధ్యాయులు రమణయ్య , బత్తుల శశ్రీనివాస్, నాగలక్షి ్ర, యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి కె విజయ్ కుమార్ పాల్గొని శాస్త్రీయ పరిశోధనలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మండల పరీక్షలో పాల్గొన్న విద్యార్థులకు కీ శే రాయల స్వరాజ్యం మెమోరియల్ పేరిట రాయల నాగేశ్వర రావు, శ్రీదేవి గార్ల బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ పోటీ పరీక్ష లోప్రభుత్వ ఇంగ్లీష్ మీడియంలో ప్రథమ బహుమతిని జెడ్ పిఎస్ఎస్ గర్ల్ పాఠశాల నుండి ఆర్ శివ నందిని, బి నవ్య శ్రీ, దుర్గ బి తేజస్వని పొందగా , ద్వితీయ బహుమతి ని జెడ్ పిఎస్ఎస్ చంద్రుపట్ల పాఠశాల నుండి ఆర్ సాయి వెన్నెల, కె శ్రీధర్, బి తేజస్విని పొందారు. తృతీయ ని జెడ్ పిఎస్ఎస్ చిన్న కోరుకొండి పాఠశాల నుండి ఐ త్రిష, ఎన్ అభిషే, శాన్వి పొందారు. ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం విభాగం లో ప్రథమ స్థానం ని



బాలాజీ పాఠశాల నుండి యస్ అశ్విన్ రెడ్డి, ఎం నాగ చైతన్య, ఎం హర్షిత లు పొందారు. ద్వితీయ స్థానం ని తెలంగాణ గ్రామర్ పాఠశాల నుండి ఇ సాయి కృష్ణ, ఎన్ సుధీక్ష, ఎం జస్వంత్ లు పొందారు.తృతీయ స్థానం ను విజ్ఞాన పాఠశాల నుండి పి సింధు, ఎం డి అబ్దుల్ నజీద్, యస్ పూజిత లు పొందారు. రెసిడెన్షియల్ పాఠశాల విభాగం లో ప్రథమ స్థానం ని త్సర్, తెలంగాణ సోషల్ ఎలిఫేర్ పాఠశాల నుండి ఎం షాలిని దేవి, ఐ పల్లవి, టి విద్య లు పొందారు. జిల్లాస్థాయి పరీక్ష నవంబర్ 28న ఖమ్మంలో జరుగుతుంది. రాష్ట్రస్థాయి పోటీలు కరీంనగర్ లో డిసెంబర్ 12 నుండి 14 వరకు జరుగుతుంది.ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక కల్లూరు మండల అధ్యక్షులు అలెగ్జాండర్, ప్రధాన కార్యదర్శి జి సుధీర్, ఎం సత్యం, ఎస్ శ్రీనివాస రెడ్డి, ఎస్ వి నాగమణి, వి శ్రీనివాస రావు, కె జ్యోతి, ఎస్కే షకీరా, నాగేశ్వర రావు, శ్రీనివాస్, రమాదేవి, రాంబాబు, వై రాంబాబు, కె పుల్ల రావు, మండలం లోని ఇతర సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. జై వి వి మండల అధ్యక్షులు అలెగ్జాండర్ పోటీ లో పాల్గొన్న విద్యార్థుల పాఠశాల ఉపాధ్యాయ మిత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు జిల్లా స్థాయి లో మంచి ప్రతిభ కనబరచి, రాష్ట్ర స్థాయి కి వెళ్లాలని ఆశిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం కు హాజరు కానున్న ఎమ్మెల్యే దంపతులు

**కల్లూరు, నవంబర్ 21 ప్రభాతవార్త**

కల్లూరు మండలం, చిన్నకోరుకొండి గ్రామం లో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం లో శనివారం ఉదయం 10 :00 గంటలకు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొననున్నట్లు కావున ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, కల్లూరు పట్టణం, కల్లూరు మండలం, చిన్నకోరుకొండ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొనాలని మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# రాజ్యాంగ వ్యవస్థను నాశనం చేస్తున్న బిజెపి

**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తీవ్రంగా ధ్వజం**

**ప్రచార జాతకు ఘన స్వాగతం పలికిన సిపిఐ నేతలు భాగం, దండి, కర్నాటి**

*నేలకొండపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త:*

దేశంలో రాజ్యాంగ వ్యవస్థను బిజేపి నాశనం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తీవ్రంగా ధ్వజమెత్తారు. పేదరికం, నిరుద్యోగం బాగా పెరిగిపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ వందేళ్ళ చరిత్రను ప్రజానీకానికి చాటేందుకు గాను వందేళ్ళ ముగింపు సభ విజయవంతం చేసేందుకు ఈనెల 15న గద్వాలలో ప్రారంభమైన సిపిఐ బస్సు జాత శుక్రవారం సూర్యాపేట జిల్లా నుంచి ఖమ్మం జిల్లాలోని పైనంపల్లి వద్ద జిల్లాలోకి ప్రవేశించింది. ఈ బస్సు జాతకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భానుప్రసాద్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. పైనంపల్లి నుండి నేలకొండపల్లి వరకు సిపిఐ శ్రేణులు బైక్ ర్యాలీని నిర్వహించారు. జాతాకు నాయకత్వం వహిస్తున్న ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు బాల నరసింహ, ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కుర్రమిద్దె శ్రీనివాస్ లను వారు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. తొలుత నేలకొండపల్లి లోని ఖమ్మం తొలి శాసన సభ్యులు కర్నాటి కృష్ణయ్య స్థూపం వద్ద సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్. బాలనరసింహ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి, కృష్ణయ్య స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరంనేలకొండపల్లి లోని పి.ఎస్.ఆర్ సెంటర్ వద్ద జరిగిన సభలో నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్లకి ఎదురొడ్డి పోరాడి దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని మొట్టమొదటి సారిగా గర్జించిన పార్టీ సిపిఐ అన్నారు. దేశంలో రజాకార్లకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని చెప్పారు. భారతదేశంలో అనేక ఉద్యమాలను కమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపించిందని అన్నారు. బిజెపి దేశం కోసం పోరాడలేదని, ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్కరోజు జైలుకు వెళ్లలేదని ఆయన అన్నారు. మతోన్మాదంతో బిజెపి అధికారంలోకి వచ్చిందని, పదేళ్ల పాలనలో ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని అన్నారు. దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు, భావోద్వేగాలు రెచ్చగొడుతూ వరుసగా అధికారం నిలబెట్టుకుంటున్నారని ఆయన విమర్శించారు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఆదివాసులను, మావోయిస్టులను జైల్లో పెడుతున్నారని ఆయన ఆరోపించారు. పేదల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. దేశంలో జరిగే ఉద్యమానికి ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న జరిగే బహిరంగ సభ ప్రేరణ కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్, ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామకృష్ణ, ఏఐటిసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మెడికంటి వెంకటరెడ్డి, మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, మండల కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళినిరాణి, అనంత పుల్లయ్య, పోలంపల్లి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలి

**మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు**

*నేలకొండపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త:*

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరిగిన బిజెపి పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని నేలకొండపల్లి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నేలకొండపల్లిలో జరిగిన బిజెపి పార్టీ సమావేశంలో పాగర్తి సుధాకర్ మాట్లాడుతూ బూత్ స్థాయిలో బిజెపి పార్టీ నిర్మాణం పటిష్టం గా ఉండేటట్లు చర్యలు చేపట్టాలని ఆయన పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామాల్లో పార్టీ నాయకులు స్థానికంగా ఉండి ప్రజా సమస్యల పై పోరాడి సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని ఆయన చెప్పారు. గ్రామ పంచాయతీలకు నిధులు కేంద్రం నుంచి వస్తాయని ఆయన చెప్పారు. ప్రతి బిజెపి కార్యకర్త కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, పిట్టల సూరిబాబు, తంగెళ్ల సతీష్, కందరబోయిన గోపి, ఎలిగేటి నర్సింహారావు, దేశబోయిన వేణుబాబు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలి

**మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు వెల్లడి**

*నేలకొండపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త:*

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని నేలకొండపల్లి మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు జన విజ్ఞాన వేదిక నేలకొండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ పోటీలు నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టు పోటీలో 17 మంది ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ ను మండల విద్యాశాఖ అధికారి బాలిన చలపతిరావు, మండల పరిషత్తు పర్యవేక్షణ అధికారి సిహెచ్ రాజ్యలక్ష్మి శ్రీ, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్ష, కార్యదర్శులు సుంతరమోని నాగార్జున, సిహెచ్ భాస్కర్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెగూడెం, ద్వితీయ స్థానం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేలకొండపల్లి, తృతీయ స్థానం గురుకుల పాఠశాల, అనంత నగర్ విద్యార్థులు గెలుపొందారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ స్థానం గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్, ద్వితీయ స్థానం ఎస్ఎఫ్ఎస్ కొత్తూరు, తృతీయ స్థానం చైతన్య భారతి చెరువు మాదారం విద్యార్థులు విజయం సాధించారు. విజేతలైన విద్యార్థులకు జన విజ్ఞాన వేదిక వారు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు ఇ .వెంకటేశ్వర్లు, బి. రవి, కన్నెగంటి వెంకటయ్య, జయరాజు, బి.తిరుమల ప్రసాద్, పి.రామారావు తదితరులు పాల్గొన్నారు.






## యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా...

**పట్టించుకోని రెవెన్యూ,మైనింగ్ అధికారులు.ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అధిక ధరలకు విక్రయం**

*తిరుమలాయపాలెం, నవంబర్ 21(ప్రభాత వార్త)*

అనుమతి పేరుతో ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతోంది. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కాకరవాయి, ముజాహిద్ పురం, సోలిపురం, పడమటి తండా, రాకాసి తండా, ప్రాంతాలనుండి యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణాతో ఇసుకాసురులు



రెచ్చిపోతున్నారు. ఆకేరు, పాలేరు సహా అనుమతి లేని వాగుల నుంచి దర్జాగా ఇసుక తోడేస్తున్నా అడిగేవారు లేకపోవడంతో అడ్డూఅదుపు లేకుండా జోరుగా దందా నడుస్తోంది. నిబంధనలకు పాతరేసి వాగులను లూటీ చేస్తున్నా రెవెన్యూ, మైనింగ్ అధికారులు నామమాత్రపు కేసులు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ అవసరాల కోసమంటూ సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందిరమ్మ ఇండ్ల పేరుపై కూపన్లు తీసుకొస్తూ, నిర్మాణాలు ఒకచోట జరుగుతుంటే ఇసుక విక్రయాలు మరొక చోట జరుగుతున్నాయి. కాకరవాయి గ్రామంలో గత వారం రోజుల నుండి సుమారు 25 ట్రాక్టర్లతో పట్టపగలే వందల సంఖ్యలో కమర్షియల్ నిర్మాణాలకు ఇసుక తరలిపోతున్నది. అయితే ట్రిప్పు లెక్కన రేట్ ఫిక్స్ చేసి వసూలు చేస్తున్నట్లు ట్రాక్టర్ల యజమానులే బహిరంగంగా చెబుతుండడం దోపిడీ తీరుకు అద్దంపడుతుండగా, అధికారుల వైఖరితో సర్కారు ఆదాయానికి గండి పడుతోంది. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి ఇసుక దోపిడిని అరికట్టాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశిస్తే పోటీలో ఉంటా...

**ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీదే విజయం:**

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాణోత్ చీమ్లా నాయక్హైదర్ సాయిపేట పంచాయితి కాంగ్రెస్ కైవసం**

*తిరుమలాయపాలెం, నవంబర్ 21(ప్రభాత వార్త)*

ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని తిరుమలాయపాలెం మండలంలోని హైదర్ సాయిపేట గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బానోత్ చీమ్లా నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జనరంజక పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. పేదలకు ఇచ్చిన మాట నెరవేర్చేందుకు సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అవిశ్రాంతంగా పని చేస్తుందని చెప్పారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశిస్తే, క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆశీస్సులతో మండలంలోని సీనియర్ నాయకుల సహకారంతో గ్రామ పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేస్తానని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో అనేక ప్రజాకర్షక, సంక్షేమాభివృద్ధి పథకాలను అమలు చేసి పేదల ప్రభుత్వంగా నిలిచిందన్నారు. ఉచిత విద్యుత్, ఉచిత బస్ ప్రయాణం, రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, వరి మద్దతు ధర, 500 బోనస్, సన్నబియ్యం వంటి పథకాలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి, హైదర్ సాయిపేట గ్రామ పంచాయితీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని చీమ్లా ఘంటా పథంగా తెలియజేశారు.

# పకడ్బందీగా ప్రయోగ పరీక్షలు

**కమాండ్ కంట్రోల్ పరిధిలోని కాలేజీల్లో కేంద్రాల ఏర్పాటు**

**సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు**

**ఈసారి పెంచుతున్న ఫ్లయింగ్ స్క్వాడ్స్**

**గురుకులాలు, కేజీబీవీలలో ప్రయోగ పరీక్షా కేంద్రాలు రద్దు చేసిన ఇంటర్ బోర్డు**

**ప్రయోగ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లలో నిమగ్నం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త, విద్యా సంవత్సరం ముందుగానే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రయోగ, థియరీ పరీక్షలు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అధికారులు సన్నద్ధమయ్యారు. పరీక్షల నిర్వహణలో అధికారులు ప్రక్షాళన చేపట్టారు. ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో వినూత్న సంస్కరణలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా చర్యలు చేపట్టారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు ముఖ గుర్తింపు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారు. ఇంటర్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. ఎక్కువ శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతోపాటు ఎంసెట్ కోచింగ్ కూడా కాలేజీల్లో విద్యార్థులకు లెక్చరర్ల ద్వారా గుర్తిస్తున్నారు. జూనియర్ కాలేజీల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఈ విద్యా సంవత్సరం ప్రణాళిక బద్ధంగా ప్రిన్సిపాల్, లెక్చరర్లతో గ్రామాల్లో ప్రచారం సైతం నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. దీంతో ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పెరిగింది. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేలా ఇంటర్ బోర్డు అధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరగనున్నాయి. ఈ విద్యా సంవత్సరం గురుకుల కాలేజీలో, కేజీబీవీ లలో ఉన్న ప్రయోగ పరీక్షల కేంద్రాలను రద్దు చేశారు. కమాండ్ కంట్రోల్ పరిధిలోని కాలేజీల్లో మాత్రమే ప్రయోగ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలను కూడా పెంచి పకడ్బందీగా పరీక్షలను నిర్వహించేలా ఎక్కడ ఎలాంటి అవకతవకలకు, కాపీంగుకు అవకాశం లేకుండా ఇంటర్ బోర్డు అధికారులు ప్రణాళికను సిద్ధం చేశారు. గత విద్యా సంవత్సరం కంటే ఈ విద్యా సంవత్సరం ఎక్కువ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి పకడ్బందీ తనిఖీలు చేసేలా చర్యలు చేపట్టారు. 2026 ఫిబ్రవరి 2 నుంచి 21 వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు నిర్వహించడంతోపాటు వృత్తి విద్యా కోర్సుల విద్యార్థులకు సైతం ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. ఈ మేరకు బోర్డు అధికారులు షెడ్యూల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ప్రాక్టికల్ పరీక్షలు పూర్తి కాగానే వెంటనే థియరీ పరీక్షలు నిర్వహించేలా టైం టేబుల్ ప్రకటించారు. గత విద్యా సంవత్సరం ప్రయోగ పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయటం ఆలస్యమైంది. ఈసారి ముందస్తుగానే కేంద్రా లు ఉన్న ప్రైవేట్ కాలేజీల్లో సైతం సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రయోగ పరీక్షలకు ఇంకా సమయం ఉండడంతో ప్రణాళిక బద్ధంగా కేంద్రాలు ఉన్న ప్రైవేట్ కాలేజీల్లో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. డిపార్మెంటల్ ఆఫీసర్లతోపాటు అదనంగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమిస్తున్నారు. ఒకవైపు ప్రైవేటు, మరో వైపు ప్రభుత్వ జూనియర్ కాలేజీల అధ్యాపకులు సిలబస్ పూర్తి చేసే పనిలో నిమగ్నం అయ్యారు. కాలేజీల్లో విద్యార్థులతో ప్రయోగాలను ప్రాక్టీస్ చేయిస్తున్నారు. రికార్డులు రాయిస్తున్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేస్తున్నారు. మరోవైపు సిలబస్ పూర్తి చేసి వార్షిక పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. వీటితోపాటు ఎంసెట్ కోచింగ్ కు సంబంధించి అంశాలను బోధిస్తున్నారు. ప్రభుత్వ కాలేజీల్లో మెరుగైన ఫలితాలు వచ్చినప్పుడు మాత్రమే ప్రతి సంవత్సరం చేరే వారి సంఖ్య పెరుగుతుంది. లేనిపక్షంలో విద్యార్థుల సంఖ్య తగ్గుతుంది. వచ్చే విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కూడా ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించేందుకు బోర్డు అధికారులు నిర్ణయించారు. ఇప్పటికే గత రెండు సంవత్సరాల నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆంగ్ల సబ్జెక్టుకు సంబంధించి ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇక వచ్చే విద్యా సంవత్సరం ప్రథమ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు సైతం ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఏది ఏమైనాప్పటికీ ఈ విద్యా సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ తో పాటు థియరీ పరీక్షలు కూడా పకడ్బందీగా నిర్వహించేందుకు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

## సంక్రాంతి నాటికి సబ్ స్టేషన్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

పాలెం మండలంలోని కొన్ని చెరువులకు నీరు నింపేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. రైతులు లాభసాటి పంట ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటల వల్ల ఆదాయం లభిస్తుందని అన్నారు. 3 సంవత్సరాల సమయంలో పంట చేతికి వస్తుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గోద్రెజ్ వారి పామాయిల్ ఫ్యాక్టరీ సైతం సంక్రాంతి నాటికి అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఇందిరమ్మ చీరలను గ్రామీణ ప్రాంతాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పంపిణీ చేయాలని అన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి, ఇందిరమ్మ చీర అందించాలని అన్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ లోపు చీరల పంపిణీ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. గ్రామాలలో మంజూరైన అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని, పనులు నాణ్యతతో జరగాలని అన్నారు. మన ఊరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా రోడ్ల విస్తరణ చేయాలని అన్నారు. ప్రజలందరూ చర్చించుకుని ఏకగ్రీవంగా గ్రామ పంచాయతీలలో సర్పంచ్ లను ఎన్నుకుంటే పది లక్షల రూపాయల గ్రాంట్ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ..సుదీర్ఘ కాలం ప్రజల ఆశను నెరవేరుస్తూ 24 చెరువులు నింపడం ద్వారా 2200 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా చేపట్టిన మంచుకొండ ఎత్తిపోతల పథకంకు అనుసంధానంగా చేపట్టిన 33/ 11 కేవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. వివి పాలెం గ్రామంలో ప్రజలకు రావాల్సిన ఇండ్ల పట్టాలపై తహసిల్దార్ ప్రత్యేకంగా పరిశీలించి అర్హులకు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, ట్రాన్స్కో ఎస్ఇ మహేందర్, ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, పీఆర్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన రోడ్లలో ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

ట్రాక్ ఏర్పాటు వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. నగరంలో అవసరమైన చోట ఫుట్ పాత్ వద్ద బస్ బే సైతం ఉండేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. దేశంలోని ఇతర నగరాలలో ఉన్న డిజైన్లను పరిశీలించి, ఖమ్మం నగర అవసరాలను దృష్టిలో పెట్టుకుని మంచి డిజైన్ తయారు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. సెంట్రల్ డివైడర్ తో పాటు ఫుట్ పాత్ వే అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. దాంతో పాటు పోల్స్, లైటింగ్ ప్రత్యేకంగా ఉండాలని అన్నారు. నగరంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ అరికట్టడానికి ఏఐ సాంకేతికత సహాయంతో దీనిని గుర్తించేలా ఏర్పాట్లు చేసి, రోడ్ల ప్రమాదాల నియంత్రణకు నగరంలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఖమ్మం నగరంలో పలు చోట్ల గుంతలను పూడ్చి రోడ్లను మరమ్మత్తు చేశామని, ప్రస్తుతం లేన్ మార్కింగ్ పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు వాహనదారులు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో మునిసిపల్ డిఇ ధరణి కుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్లుగా ఒకే విభాగంలో...

(మొదటి పేజీ తరువాయి..)

ఎస్ టి పి కి కార్పొరేషన్ లోని ఇతర శాఖలకు బదిలీ చేసినా కానీ విజిలెన్స్ లోనే ఉంటూ పెత్తనం చెలాయిస్తున్నారు. అనవసరంగా సిబ్బంది, అధికారి పై అవినీతి ఆరోపణలు చేస్తూ ఎవరైనా సరే తన మాటే వినాలని తాను చెప్పినట్లు చేయాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. కిందిస్థాయి సిబ్బంది పై వేధింపులు సింగరేణి విజిలెన్స్ విభాగంలో ఓ అధికారి 9 ఏళ్లుగా ఒకే చోట పని చేస్తూ ఉన్నవి లేనివి ఉన్నత స్థాయి అధికారులకు చెబుతూ మరింతగా ఇబ్బందులు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి తనకు కర్ర పెత్తనమే కావాలంటూ ఏదైనా లోపాలు ఉన్న ఏదో ఒకటి దాని క్రియేట్ చేసుకుని అందరికీ మెమోలు కూడా దారి చేయిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడిన అధికారి ఎప్పుడు నెగిటివ్ మైండ్ తోనే ఆలోచిస్తారని ఆయన స్థలంలో వేరే అధికారిని నియమించిన సదర అధికారి వచ్చి విధుల్లో జాయిన్ అయినా కానీ ఇతను మాత్రం తన సీటు వదలడం లేదు. నిబంధనలు వర్తించవా.? సింగరేణి విజిలెన్స్ విభాగం తోపాటు ఏ విభాగంలో అయినా ఒక అధికారి జాయిన్ అయితే మూడు నుంచి ఐదు ఏళ్ల వరకు ఉంచి ఆ తర్వాత ప్రమోషన్ పై కచ్చితంగా బదిలీ చేస్తారు అసలు అధికారి మూడుసార్లు ప్రమోషన్ పొందిన కానీ తాను వేరే ప్రాంతాల్లో పనిచేయడం ఇష్టం లేక రాజకీయ పలుకుబడిన ఉపయోగించుకొని పైరవీలు చేసి తన స్థానాన్ని చేసుకున్నారు ఇదేమిటని అడిగే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు విజిలెన్స్ లోనే పాతుకు పోవాలని సదరు అధికారి చూస్తున్నట్లు తెలుస్తోంది గతంలో మణుగూరులో విధులు నిర్వహించిన అధికారి తన 18 ఏళ్ల సర్వీస్లో 9 ఏళ్ళు విజిలెన్స్ లోనే పనిచేయడం సోషనీయంగా పలువురు చర్చించుకుంటున్నారు. ఎవరు చెప్పినా వినడు... కావాలని లేనిపోని ఇంటెన్షన్ చూపిస్తూ అధికారుల దగ్గర అధికారి మన్ననలు పొందాలని అందరినీ ఇబ్బందులు గురి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ అండదండలతో చక్రం రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండడంతో అధికారి 9 ఏళ్లకు ఒకే శాఖలో విధులు నిర్వహిస్తున్నారు . సింగరేణి సంస్థ నియమ నిబంధనలు ప్రకారం ఎవరికైనా బదిలీలు చేస్తే కచ్చితంగా ప్రమోషన్ ఇచ్చి బదిలీలు చేస్తారు అయితే సిద్దల అధికారి మాత్రం తనకు వేరే ప్రాంతాలు పనిచేయడం ఇష్టం లేదని ఫిర్యాదు కూడా చేసినట్లు తెలుస్తోంది. విజిలెన్స్ లో కొత్త సంప్రదాయం సింగరేణి సంస్థ విజిలెన్స్ విభాగంలో కొత్త సంప్రదాయానికి తెర లేపారు ఓ అధికారి తన ఇన్ఫ్లుయెన్స్ తో బదిలీలను ఆపుకున్నట్లు తెలుస్తోంది 9 ఏళ్లుగా బదిలీలు అయినా కానీ అధికారుల అండదండలతో ఈ కొత్త దందాకు పాల్పడుతున్నారు ఇప్పటివరకు విజిలెన్స్ విభాగంలోని అందరిపై సదరధికారి కేసులు పెట్టినట్టు తెలుస్తుంది దీనివల్ల ప్రమోషన్లు రాకుండానే చాలామంది పదవి విరమణ పొందుతున్నట్లు ఆరోపణ వినిపిస్తున్నాయి ఇప్పటికైనా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్పందించి తొమ్మిదేళ్లుగా పాతుకుపోయిన ఈ ప్రబుద్ధుడిని బదిలీ చేయాలని సింగరేణి లోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది వేడుకుంటున్నారు.